


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 98 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | బుధవారం | 18 | డిసెంబర్ | 2024 | పేజీలు : 12 | వెల : 2/-

# ప్రపంచంలో ఇంకో సంక్షోభం



## రెబెల్స్ చేతుల్లోకి మరో దేశం?
## అఫ్గాన్ తిరుగుబాటుదారులైన తాలిబన్ల వశం

**అఫ్ఘానిస్థాన్ :** సరిగ్గా మూడేళ్ల కిందట అఫ్ఘానిస్థాన్‌లో ప్రజా ప్రభుత్వం కుప్పకూలింది. దశాబ్దాలుగా తిరుగుబాటు చేస్తున్న తాలిబన్లు చివరకు కాబూల్ ను చేజిక్కించుకున్నారు. దీంతో అఫ్గాన్ తిరుగుబాటుదారులైన తాలిబన్ల వశమైంది. సరిగ్గా రెండేళ్ల కిందట శ్రీలంకలో తిరుగుబాటు జరిగింది. దీనిని ప్రజాగ్రహంగా చూడాలి. దీంతో ఆ దేశ అధ్యక్షుడు

మిగతా 2



# జమిలిపై కాంగ్రెస్ రణరంగం

**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** వన్ నేషన్– వన్ ఎలక్షన్ దిశగా కసరత్తు ముమ్మరమైంది. నేడు మరో ముందడుగు పడబోతోంది. ఈ బిల్లును అధికార ఎన్డీఏ సంకీర్ణ కూటమి ప్రభుత్వం లోక్‌సభ సమక్షానికి తీసుకుని రాబోతోంది. ఈ మధ్యాహ్నం 12 గంటలకు దీన్ని సభలో ప్రవేశపెట్టనుంది. అన్ని రాష్ట్రాల అసెంబ్లీ, లోక్‌సభ స్థానాలతో పాటు స్థానిక సంస్థలకూ ఒకేసారి మధ్యంతర ఎన్నికలను నిర్వహించడానికి ఉద్దేశించిన బిల్లు ఇది. ఈ ముసాయిదా బిల్లుకు ఇదివరకే కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. దీనికి సంబంధించిన ప్రతిపాదనలపై కేంద్ర మంత్రివర్గం ఇటీవలే ఆమోదం తెలిపింది. ఇదే ముసాయిదా బిల్లు ఇంకాస్సేపట్లో సభ సమక్షానికి రాబోతోంది. ఈ బిల్లును పార్లమెంట్ ఉభయ సభల్లో ప్రవేశపెట్టిన అనంతరం

మిగతా 2



# 2029లోనే జమిలి ఎన్నికలు

## చంద్రబాబు పక్కా సేఫ్.. !

**న్యూఢిల్లీ/ అమరావతి, సిటీజన్ టైమ్స్ న్యూస్ :**

ఏపీ సీఎం చంద్రబాబు సేఫ్ అయ్యారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జమిలి ఎన్నికల వ్యవహారంపై స్పష్టత వచ్చింది. వన్ నేషన్-వన్ ఎలక్షన్ నినాదంతో కేంద్రంలోని నరేంద్ర మోడీ సర్కారు జమిలి ఎన్నికలకు శ్రీకారం చుట్టింది. అయితే.. ఈ ప్రకటన తర్వాత.. వైసీపీ పుంజుకునే ప్రయత్నం చేసింది. ఆ పార్టీ అధినేత, మాజీ సీఎం జగన్.. జమిలి వస్తుందని.. పార్టీ నాయకులు రెడీ కావాలని పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే కూటమి సర్కారు వైఫల్యాలపై ఆయన నిరసనలకు కూడా పిలుపునిచ్చారు. ఇక, జగన్ ప్రకటనతో

మిగతా 2

## రాజ్యాంగ సవరణ
# తేలికేమీ కాదు

### మూడింట రెండొంతుల మెజార్టీ అసాధ్యం
### జమిలి ఎన్నికల బిల్లు ఓటింగ్‌పై శశిథరూర్



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

జమిలి ఎన్నికలపై లోక్‌సభలో బిల్లులను ప్రవేశపెట్టడంపై జరిగిన ఓటింగ్‌ను చూసినట్లైతే బిజెపికి రాజ్యాంగ సవరణ ఆమోదానికి అవసరమైన మూడింట రెండొంతుల మెజారిటీ అధికార పక్షానికి లేదని స్పష్టమవుతోందని కాంగ్రెస్ ఎంపి శశి థరూర్ వ్యాఖ్యానించారు. పార్లమెంట్

మిగతా 2

# ముదురుతున్న వివాదం

### విజయసాయిపై శాంతి భర్త మంత్రి లోకేష్‌కు ఫిర్యాదు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఏపీలో వైసీపీ ఎంపీ విజయసాయిరెడ్డికీ, దేవాదాయశాఖ సహాయ కమిషనర్, ప్రస్తుతం సస్పెన్షన్ లో ఉన్న కళింగిరి శాంతి భర్త మదన్ మోహన్ కూ మధ్య వివాదం మరింత ముదిరింది. వైసీపీ ప్రభుత్వ హయాంలో తనను మోసపూరితంగా అమెరికా పంపి తన భార్య శాంతితో సాయిరెడ్డి అక్రమ సంబంధం పెట్టుకున్నారంటూ మదన్ ఆరోపించారు. దీనిపై స్పందించిన శాంతి తన మాజీ భర్త ఆరోపణలు నిజం కాదని ఖండించారు. అయినా ఆయన ఆరోపణల పర్వం కొనసాగుతోంది. అయితే

మిగతా 2

## మంత్రులకు ఏడాది గండం
# పొంచి ఉందా ?



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఏపీలో టీడీపీ కూటమి జూన్ 12న ఏర్పాటు అయింది. ఇప్పటికి నికరంగా ఆరు నెలల పదవీకాలం పూర్తి అయింది. మొత్తం 24 మంది మంత్రులను ఎంపిక చేసి మరీ చంద్రబాబు తన కొలువులో చేర్చుకున్నారు. అయితే ఇందులో మెజారిటీ కొత్తవారిగా ఉన్నారు. వారి పనితీరుని ఎప్పటికపుడు మధింపు చేస్తూ బాబు వారికి దిశా నిర్దేశం చేస్తూనే ఉన్నారు. అయితే బాబు సూచనలను పాటించి మెరుగుపడిన వారు ఉన్నారు కానీ ఇంకా తడబాట్లు పడుతున్న వారు కూడా ఉన్నారని అంటున్నారు. దాంతో అటువంటి వారి విషయంలో కూటమి ప్రభుత్వ పెద్దలు సీరియస్ గా ఆలోచిస్తారా అన్నది కూడా చర్చగా ముందుకు వస్తోంది. ఏపీలో 25వ మంత్రి పదవిని భర్తీ చేస్తారు అన్న వార్తతోనే ఇపుడు ఇదంతా సాగుతోంది. కేవలం నాగబాబుకు మంత్రి పదవి ఇచ్చి అక్కడితో ఆగుతారా లేక ఒక చిన్న సైజు మార్పుచేర్పుల ప్రోగ్రాం ఉంటుందా అంటే రాజకీయ ప్రచారాన్ని చూస్తే కనుక కనీసంగా ఇద్దరు నుంచి ముగ్గురు వరకూ టీడీపీ కూటమి మంత్రుల విషయంలో వేటు కత్తి వేలాడుతోంది అన్న హాట్ డిస్కషన్ కూడా సాగుతోంది. అటువంటి వారిలో సీనియర్లు జూనియర్లు అన్న తేడా లేకుండా పార్టీకి ప్రభుత్వానికి

మిగతా 2

## పవన్ సీజ్ చేసిన షిప్‌లో
# బియ్యం లెక్క తేలింది



### కలెక్టర్ కీలక ప్రకటన..!

**పిఠాపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** గత నెలలో కాకినాడ పోర్టులో జరుగుతున్న రేషన్ బియ్యం అక్రమ రవాణాపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సీరియస్ అయ్యారు. వెంటనే బయలుదేరి కాకినాడ పోర్టుకు వెళ్లి అక్కడ సముద్రంలో నిలిపి ఉంచిన స్టెల్లా ఎల్ 1 విదేశీ నౌకలోకి వెళ్లారు. అధికారులు అడ్డుపడుతున్నా అక్కడికి వెళ్లి రేషన్ బియ్యం అక్రమ రవాణాను గుర్తించారు. షిప్ సీజ్ కు ఆదేశాలు ఇచ్చారు. అయితే షిప్పులో దొరికిన బియ్యం.. గతంలో పట్టుకున్న బియ్యమా, అక్రమమా

మిగతా 2

## జమిలి ఎన్నికలకు
# వైసీపీ, బీఆర్ఎస్ సై ?

**అమరావతి/హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :** జమిలి ఎన్నికల విషయంలో దేశంలో ఇపుడు పెద్ద ఎత్తున చర్చ సాగుతోంది. ఇండియా కూటమిలో ఉన్న పార్టీలు అన్నీ కూడా జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయి. అసలు ఈ బిల్లుకి పార్లమెంట్ లో ప్రవేశపెట్టే అర్హత లేదని కూడా గట్టిగా వాదిస్తున్నాయి. ఈ బిల్లు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధమని కూడా స్పష్టం చేస్తున్నాయి. ఈ బిల్లు లోక్ సభలో కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా రచ్చ సాగింది. ఈ

మిగతా 2

వైయస్ఆర్ కాంగ్రెస్

## నదీ ప్రవాహానికి ఆటంకపరుస్తూ
# ఇసుక ర్యాంపులు



3

# ఎడిటర్ వాయిస్

# డాలర్ పెత్తనం

అంతర్జాతీయ ఆర్థిక, ద్రవ్య వ్యవస్థ ద్వారా అన్ని దేశాలకూ సౌకర్యంగా ఉండే ఒక చెల్లింపుల విధానాన్ని రూపొందించుకుని ఆ ప్రాతిపదికన వాణిజ్యాన్ని కొనసాగించవచ్చునని ఉదారవాద ఆర్థికవేత్తలు భావిస్తారు. కాని వాస్తవం అందుకు పూర్తి భిన్నం. పశ్చిమ సామ్రాజ్యవాద దేశాల పెత్తనం మీద ఆధారపడి అంతర్జాతీయ వ్యవస్థ ఏర్పడింది. ఈ ఆర్థిక, ద్రవ్య వ్యవస్థ తిరిగి అదే సామ్రాజ్యవాదానికి దన్నుగా నిలబడుతుంది. ఈ అంతర్జాతీయ వ్యవస్థకు ఇరుసుగా అమెరికన్ డాలర్ ఉంది. అంటే అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో డాలర్ పెత్తనం చెలాయించడం వెనుక పశ్చిమ సామ్రాజ్యవాద దేశాల దన్ను ఉంది. అదే డాలర్ ఆధిపత్యం తిరిగి ఆ పశ్చిమ సామ్రాజ్యవాద దేశాల ఆధిపత్యానికి దన్నుగా ఉంటోంది. అంతర్జాతీయ వాణిజ్యంలో పాల్గొనే వివిధ దేశాల మధ్య పరస్పరం జరిగే వాణిజ్యానికి ఈ డాలర్ పెత్తనం ప్రతిబంధకంగా ఉంటోంది. దీనిని ఒక ఉదాహరణతో వివరిస్తాను: 1వ దేశానికి 'క' అనే సరుకు అవసరం అనుకోండి. అది 2వ దేశం తయారు చేస్తోంది. ఈ 2వ దేశానికి 'చ' అనే సరుకు అవసరం అనుకోండి. దానిని 1వ దేశం తయారు చేస్తోంది. అప్పుడు ఈ రెండు దేశాలూ ఆ రెండు సరుకులనూ పరస్పరం మార్పిడి చేసుకోవచ్చు కదా. కాని ప్రస్తుత అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థ ప్రకారం అలా మార్పిడి చేసుకోడానికి వీలు లేదు. ఆ రెండు దేశాలవద్దా తమకు కావలసిన సరుకులను కొనుగోలు చేయడానికి సరిపడా డాలర్ నిల్వలు ఉండాలి. అలా లేకపోతే ఆ రెడు దేశాలూ తమ సరుకులను మార్పిడి చేసుకోలేవు. అంతర్జాతీయ వ్యాపారం యావత్తూ డాలర్ కరెన్సీతోనే సాగుతుంది. ఈ నిబంధన గనుక లేకపోతే చాలా దేశాలు తమ తమ సరుకులను తక్కిన దేశాలతో తేలికగా మార్చుకోవచ్చు. డాలర్ మీద ఆధారపడడం అనేది తగ్గితే అది అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభతరం చేస్తుంది. ఈ విధంగా డాలర్ మీద ఆధారపడడం తగ్గితే అది అమెరికాకు అంగీకారంగా ఉండదు. ప్రపంచం అంతా డాలర్‌ను మారకపు సాధనంగా అంగీకరించడం, డాలర్ రూపంలో నిల్వ ఉంటే అది బంగారపు నిల్వతో సమానం అన్న అభిప్రాయం ప్రబలంగా ఉండడం అనేది అమెరికాకు చాలా పైచేయిని కల్పిస్తుంది. అమెరికా ఇప్పుడు ఎన్నటికీ తరగని ఒక బంగారపు గని మీద దర్జాగా కూర్చుని వుంది. ఇతర దేశాల నుండి తనకు కావలసిన వనరులను అది కొనుగోలు చేయవచ్చు, సంస్థలనే కొనుగోలు చేయవచ్చు, విదేశాలలో ఎంత కావాలంటే అంత పెట్టుబడి పెట్టవచ్చు. తన విదేశీ వ్యాపారంలో లోటు గనుక ఏర్పడితే దానిని పూడ్చుకోడానికి ఎన్ని డాలర్లు కావాలంటే అన్నింటిని ముద్రించుకోవచ్చు. ఇలా అపరిమితమైన కొనుగోలు శక్తిని అంతర్జాతీయ వాణిజ్య రంగంలో కలిగివుండడమే కాదు. ఇతర దేశాల మెడలు వంచి అవి తన పెత్తనానికి లోబడి వుండేలా చేయడానికి కూడా డాలర్ పెత్తనం తోడ్పడుతుంది. ఆ యా దేశాల డాలర్ నిల్వలు సాధారణంగా పశ్చిమ దేశాల బ్యాంకుల్లోనే భద్రపరచడం జరుగుతుంది. అందుచేత అమెరికా తనకు నచ్చిన దేశానికి కావలసినంత మేరకు డాలర్ల ప్రవాహాన్ని పంపనూవచ్చు. తనకు నచ్చనప్పుడు ఆ దేశపు బ్యాంక్ అకౌంట్లను స్తంభింపజేసి డాలర్ల కొరతనూ సృష్టించవచ్చు. ఇరాన్ నుండి రష్యా వరకూ అనేక దేశాలు ఈ విధంగా శిక్షలు అనుభవిస్తున్నాయి. ఈ విధంగా వివిధ దేశాల బ్యాంకు ఖాతాలను స్తంభింపజేయడం ఈ మధ్య కాలంలో మరీ ఎక్కువైంది. దాంతో డాలర్ ప్రమేయం లేని వ్యాపారం కావాలన్న డిమాండ్ ఆ డాలర్ల కొరతను ఎదుర్కొంటున్న దేశాల నుండి పెరుగుతోంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటిపేజీ తరువాయి)

## ప్రపంచంలో ఇంకో సంక్షోభం

గొటబాయ రాజపక్స పరారయ్యారు. సరిగ్గా గత వారం సిరియా అధ్యక్షుడు అసద్ అల్ బషర్ పై తిరుగుబాటుదారులు పైచేయి సాధించారు. రోజుల వ్యవధిలోనే రాజధాని డమాస్కస్ కు చేరుకున్నారు. దీంతో బషర్ రష్యా పారిపోయారు. సరిగ్గా నాలుగు నెలల కిందట బంగ్లాదేశ్ లో రిజర్వేషన్ల వ్యతిరేక ఉద్యమం, షేక్ హసీనా వ్యతిరేక శక్తులు కలగిలిసి ఉద్యమించాయి. దీంతో తీవ్ర హింస చెలరేగింది. హసీనా పారిపోయి ఢిల్లీ వచ్చారు. అయితే, ఇప్పుడు బంగ్లాదేశ్ లో పరిస్థితులు ఎలా ఉన్నాయి..? యూనస్ తరం కావడం లేదు.. బంగ్లాదేశ్ ను 15 ఏళ్లు పాలించిన హసీనా ఓ స్థితికి తీసుకొచ్చారు. అయితే, ఆర్థిక నోబెల్ గ్రహీత అయిన మొహమ్మద్ యూనస్ మాత్రం దేశ ఆర్థిక పరిస్థితిని నిలబెట్టలేకపోతున్నారు. ప్రస్తుతం బంగ్లా బ్యాంకింగ్ వ్యవస్థ కుప్పకూలే స్థితిలో ఉందట. విద్యుత్తు సరఫరా లేక పరిశ్రమలు కుప్పకూలేలా ఉన్నాయట.ఇక్కడా తిరుగుబాటుదారులు. బంగ్లాదేశ్ కు పొరుగునున్న మయన్మార్ తో పొసగదు. మయన్మార్ తమ దేశం నుంచి రోహింగ్యా ముస్లింలను వెళ్లగొట్టింది. లక్షలాది రోహింగ్యాలు బంగ్లాకు వచ్చారు. అయితే, ఇప్పుడు బంగ్లా సరిహద్దులు సంక్షోభంలో పడ్డాయట. మయన్మార్ రెబల్స్ 275 కిలోమీటర్ల మేర బంగ్లా సరిహద్దును తమ ఆధీనంలోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో యూనస్ ప్రభుత్వం అక్కడ వాణిజ్య సేవలను నిలిపివేసిందట. బంగ్లాదేశ్ లోని టెక్నాఫ్ సహా కొన్ని ప్రాంతాలను మయన్మార్ తిరుగుబాటుదారులు ఆక్రమించినట్లు సమాచారం. ఇది ఎక్కడకు దారితీస్తుందో చూడాలి మరి.

## జమిలి బిల్లుపై కాంగ్రెస్ రణరంగం

జాయింట్ పార్లమెంట్ కమిటీకి పంపించే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు. దీనిపై ప్రత్యేకంగా అధికార, ప్రతిపక్ష సభ్యులతో కూడిన ఓ జేపీసీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. జమిలి ఎన్నికల బిల్లులో ఏవైనా సవరణలు ఉంటే ఈ కమిటీ ఇచ్చే సూచనలు, సలహాలకు అనుగుణంగా మార్పులు చేర్పులు చేస్తుంది. వన్ నేషన్ వన్ ఎలక్షన్ అమలులోకి వస్తే 2027 ఫిబ్రవరిలో దేశవ్యాప్తంగా ఒకేసారి అన్ని రాష్ట్రాల అసెంబ్లీలు, లోక్‌సభకు ఎన్నికలు జరగడం ఖాయంగా కనిపిస్తోంది. ఈ బిల్లుపై తన నిర్ణయాన్ని వెల్లడించింది కాంగ్రెస్ పార్టీ. దీన్ని వ్యతిరేకిస్తోన్నామని ప్రకటించింది. మొదటి నుంచీ తమ నిర్ణయం ఇదేనని, ఇందులో ఎలాంటి మార్పూ ఉండబోదని తెలిపింది. భారత్ వంటి అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఒకేసారి అన్ని రాష్ట్రాలు, లోక్‌సభ స్థానాలను ఎన్నికలను నిర్వహించడం అనేది సాధ్యం కాదని తెలిపింది. 5 5 ఈ బిల్లు వల్ల ఫెడరల్ స్ఫూర్తి దెబ్బతింటుందని లోక్‌సభ విప్ కొడికొన్నిల్ సురేష్, ఎంపీలు మనీష్ తివారీ, జైరామ్ రమేష్ అన్నారు. భారత్ ఓ సమాఖ్య దేశమని, అటు కేంద్రం, ఇటు రాష్ట్రాల ప్రభుత్వాలకు తమకంటూ సొంత వ్యూహాలు, ఆలోచనలు, అభిప్రాయాలు, పథకాలు ఉంటాయని కే సురేష్ అన్నారు. మిగిలిన అన్ని ప్రతిపక్ష పార్టీలు కూడా దీనికే కట్టుబడి ఉంటాయని చెప్పారు. మనీష్ తివారీ సైతం ఇదే విషయాన్ని చెప్పారు. వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లును వ్యతిరేకిస్తూ పార్లమెంట్ రూల్స్ ఆఫ్ ప్రొసీజర్ రూల్ 72 కింద సెక్రెటరీ జనరల్‌కు నోటీసులు ఇచ్చారు. రాజ్యాంగబద్ధత, సమాఖ్య స్ఫూర్తి, ప్రజాస్వామ్య విలువను దృష్టిలో పెట్టుకుని తాము ఈ నిర్ణయం తీసుకున్నామని, తమ అభ్యంతరాలను సభలో చర్చ సందర్భంగా వివరిస్తామని చెప్పారు. కాంగ్రెస్ ఎంపీ జైరామ్ రమేష్ మాట్లాడారు. ఈ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి రిఫర్ చేయాలని డిమాండ్ చేస్తామని తెలిపారు. దీనిపై తమ అభ్యంతరాలను వివరిస్తూ ఈ ఏడాది జనవరి 17వ తేదీన కమిటీ ఛైర్మన్ రామ్‌నాథ్ కోవింద్‌కు తమ పార్టీ అధినేత మల్లికార్జున్ ఖర్గే సైతం లేఖ రాశారని గుర్తు చేశారు. ఈ బిల్లు వెనుక రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ అభిప్రాయం ఏమిటో తమకు ముందే తెలుసునని జైరామ్ రమేష్ వ్యాఖ్యానించారు.

## జమిలి ఎన్నికలు

అందరూ.. జమిలి వచ్చేస్తుందని అనుకున్నారు. 2027–28 మధ్యలోనే అంటే.. కూటమి సర్కారు కాల పరిమితి ఇంకా ఏడాది సమయం ఉందనగానే.. జమిలి ఎన్నికలు వచ్చేస్తాయని అనుకు న్నారు. ఇక, వైసీపీ పుంజుకుంటుందని కూడా లెక్కలు వేసుకున్నారు. ఇదే విషయాన్ని మాజీ మంత్రి, ఇటీవల వైసీపీ రాజీనామా చేసిన అవంతి శ్రీనివాసరావు కూడా చెప్పుకొచ్చారు. జమిలి వస్తున్నందునే.. తమ నాయకుడు నిరసనలకు పిలుపునిచ్చారని అన్నారు. కానీ, సీఎం చంద్రబాబు మాత్రం 2019లోనే జమిలి ఎన్నికలు వుంటాయని ఇటీవల చెప్పారు. కానీ, దీనిపై అనేక సందేహాలు ముసురుకున్నాయి. 2019 అయితే.. చంద్రబాబుకు అనుకూలం కాబట్టి(అంటే తన ఐదేళ్ల పాలన సంపూర్ణం అవుతుంది) ఆయన అలా చెప్పారంటూ వ్యాఖ్యానాలు వినిపించాయి. కేంద్రంలోని మోడీ సర్కారు తనకు అనుకూలంగా ఉన్న సమయాన్ని చూసుకుని అడుగులు వేస్తుందని అన్నారు. ఈ క్రమంలో 2027–28 మధ్యే ఎన్నికలు వచ్చే అవకాశం ఉందన్న చర్చ నడిచింది. అయితే.. ఇప్పుడు పార్లమెంటు పరంగా చూసుకుంటే.. జమిలి ఎన్నికల బిల్లును పార్లమెంటులో ప్రవేశ పెట్టిన తర్వాత.. దీనిని జాయింట్ పార్లమెంటరీ కమిటీకి నివేదిస్తారు. దీనిపై అధ్యయనానికి ఏడాది సమయం ఉంటుంది. ఆ తర్వాత.. రాష్ట్రాలకు తీర్మానాలు చేయాలని సూచనలు చేస్తారు. అనంతరం.. ఉభయ సభల్లోనూ చర్చించి.. రాష్ట్రపతి ఆమోదం పొందేందుకు మరో రెండేళ్ల సమయం వస్తుంది. అంటే.. మొత్తంగా 2028 చివరి నాటికి ఈ బిల్లు ఆమోదం పొంది .. చట్టంగా మారే అవకాశం కనిపిస్తోంది. కాబట్టి 2029లోనే ఎన్నికలు రానున్నాయని జాతీయ మీడియా వర్గాల చర్చ. దీంతో సీఎం చంద్రబాబు సేఫ్ అయినట్టే కదా.. అంటున్నారు.

**జమిలి బిల్లుపై లోక్ సభలో ఎలక్ట్రానిక్ ఓటింగ్... టీడీపీ కీలక నిర్ణయం!**

"ఒకే దేశం – ఒకే ఎన్నిక" ప్రణాళిక నేడు తాజాగా పార్లమెంట్ ముందుకొచ్చింది. ఈ మేరకు నేడు లోక్ సభలో కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రాం మేఘ్ వాల్.. దీనికోసం ప్రతిపాదించిన 129వ రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టారు. దీనిపై చర్చ సందర్భంగా ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఈ బిల్లు విషయంలో టీడీపీ కీలక నిర్ణయం తీసుకుంది. అవును... జమిలి ఎన్నికల బిల్లు నేడు పార్లమెంట్ ముందుకొచ్చింది. నేడు దీనికి సంబంధించిన రాజ్యాంగ సవరణ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. అనంతరం జరిగిన చర్చలో.. కాంగ్రెస్ పార్టీ, సమాజ్ వాదీ పార్టీ, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ సహా పలు ప్రతిపక్ష పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించగా.. ఎన్డీయే మిత్రపక్షాలు సంపూర్ణ మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా... ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించిన ప్రతిపక్ష పార్టీలు దాన్ని జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) కి పంపడానికి డివిజన్ కోరాయి. దీంతో.. జేపీసీకి పంపడానికి ముందు కేంద్రమంత్రి అర్జున్ రాం మేఘ్ వాల్ సభలో ఈ మేరకు ప్రతిపాదన పెట్టగా.. స్పీకర్ ఓబిర్లా ఆమోదం తెలిపారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ డివిజన్ జరిగింది. ఈ సందర్భంగా జరిగిన ఎన్నికలో... జమిలీ బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపడానికి అనుకూలంగా 220 మంది సభ్యులు ఓటు వేయగా.. వ్యతిరేకంగా 149 మంది ఓటు వేశారు. కాగా... కొత్త పార్లమెంట్ భవనంలో పూర్తి ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఓటింగ్ నిర్వహించడం ఇదే తొలిసారి. నేడు లోక్ సభలో ప్రవేశపెట్టిన జమిలి బిల్లుకు తెలుగుదేశం పార్టీ భేషరతుగా మద్దతు ఇచ్చింది. ఈ మేరకు ఆ పార్టీకి చెందిన కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సభకు తెలియజేశారు. ఈ సందర్భంగా.. జమిలి ఎన్నికలతో ఖర్చు తగ్గి, సామర్థ్యం పెరుగుతుందని.. పోలింగ్ శాతం కూడా మెరుగవుతుందని.. నిరంతరం ఎన్నికలు నిర్వహించడం వల్ల అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతోందని అన్నారు. ఫలితంగా.. దేశవ్యాప్తంగా ఎన్నికల ఖర్చు రూ.లక్ష కోట్లు దాటుతోందని తెలిపారు. సృజనాత్మక ఆలోచనలకు టీడీపీ ఎప్పుడూ మద్దతిస్తుందని కేంద్రమంత్రి పెమ్మసాని చెప్పుకొచ్చారు! ఈ సందర్భంగా సభలో బిల్లు ప్రవేశపెట్టిన కేంద్రమంత్రి అర్జున్ రాం మేగ్ వాల్ స్పందిస్తూ... జమిలి ఎన్నికల నిర్వహణ అంశం కొత్తదేమీ కాదని.. 1983 నుంచి ఈ తరహా డిమాండ్ ఉందని.. దీనివల్ల రాష్ట్రాల హక్కులకు ఎలాంటి భంగం వాటిల్లదని.. సమాఖ్య స్ఫూర్తికి ఇది ఏమాత్రం విరుద్ధం కాదని అన్నారు. ఇదే సమయంలో... జమిలి ఎన్నికల బిల్లును జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ)కి పంపించడానికి తమకు ఎలాంటి అభ్యంతరం లేదని.. కేబినెట్ మీటింగ్ లో ప్రధాని నరేంద్ర మోడీ ఈ విషయాన్ని స్వయంగా చెప్పారని.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. అయితే... జమిలి ఎన్నికల బిల్లు రాజ్యంగ మౌలిక స్వరూపానికి విరుద్ధమని.. దీన్ని కేంద్రం తక్షణమే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ పేర్కొనగా.. రాజ్యాంగాన్ని ధ్వంసం చేసేందుకు ఈ బిల్లుతో బిడ్ వేస్తున్నారని సమాజ్ వాదీ పార్టీ నేత ధర్మేంద్రయాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు.

## తేలికేమీ కాదు

ఆవరణలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాంగ్రెస్ మాత్రమే ఈ బిల్లులను వ్యతిరేకించడం లేదని, మెజారిటీ ప్రతిపక్షాలు వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. దీనికి కారణాలు కూడా చాలా వున్నాయని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కూలిపోతే రాష్ట్రప్రభుత్వం కూడా ఎందుకు కూలిపోవాలి? అని ఆయన ప్రశ్నించారు. ప్రజా తీర్పు పూర్తిగా వున్న వ్యక్తి పదవీ కాలం మరొకరి టైమ్ టేబుల్ వల్ల ఎందుకు కుదించబడాలని ఆయన ప్రశ్నించారు. ఇందులో అర్థం లేదన్నారు. పార్లమెంటరీ వ్యవస్థలో మీకు ఎలాంటి నిర్దేశిత పదవీ కాలాలు వుండవన్నారు. 'మన దేశంలో పార్లమెంటరీ వ్యవస్థ వుంది. భిన్నమైన సభలు వున్నాయి. భిన్నమైన మెజారిటీలు వున్నాయి. వేర్వేరు సంకీర్ణాలు వున్నాయి. ఇవన్నీ కూడా వివిధ కాలాల్లో పడిపోవచ్చు, లేవచ్చు. ఇది వాస్తవం. 1969లో నిర్దిష్ట పదవీకాలాలు ముగియడానికి ఇదే కారణమని' ఆయన అన్నారు. తన దృష్టిలో ఇదంతా అర్థం లేనిపని అని అన్నారు.

## వివాదం

తాజాగా మదన్ హైదరాబాద్ నుంచి కోల్ కతా బదిలీ అయ్యారు. విజయసాయిరెడ్డితో తన భార్య శాంతి అక్రమ సంబంధం, దీనిపై తాను చేస్తున్న పోరాటం నేపథ్యంలో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్యాకింగ్ లో అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేస్తున్న తనను హైదరాబాద్ నుంచి కోల్ కతాకు బదిలీ చేయించారని ఆయన ఆరోపిస్తున్నారు. ఇదే ఆరోపణలతో మదన్ తాజాగా మంత్రి నారా లోకేష్ ను ప్రజాదర్బార్ కు వెళ్లి కలిశారు. ఎంపీ విజయసాయిరెడ్డి తన భార్యను లోబర్చుకొని విశాఖపట్నంలో రూ.1500 కోట్ల విలువైన భూములు కొల్లగొట్టారని, ఆయన అక్రమాలు, అసాంఘిక కార్యకలాపాలపై పోరాడుతున్నందుకు తనను ఇటీవల హైదరాబాద్ నుంచి కోల్ కతాకు బదిలీ చేయించారని సస్పెన్షన్ కు గురైన దేవాదాయశాఖ అసిస్టెంట్ కమిషనర్ కళింగిరి శాంతి భర్త మదన్ మోహన్ ఫిర్యాదు చేశారు. విజయసాయి రెడ్డి, అడ్వకేట్ సుభాష్ కలసి తన భార్య కళింగిరి శాంతిని లోబర్చుకొని విశాఖలో ఆర్కే బీచ్ నుంచి భీమిలి వరకు పెద్దఎత్తున భూములు కొల్లగొట్టారని ఆరోపించారు. అలాగే తనను ఏమార్చి అమెరికా పంపిన విజయసాయి తన భార్య శాంతితో రహస్యంగా సహజీవనం చేసి మగబిడ్డను కన్నారన్నారు. తాను స్థానికంగా లేని సమయంలో బిడ్డకు విజయసాయిరెడ్డే తండ్రి అని గట్టిగా విశ్వసిస్తున్నట్లు తెలిపారు. తనకు న్యాయం చేయాల్సిందిగా రాష్ట్రపతి, ప్రధాని కార్యాలయాలతో పాటు రాష్ట్ర హోంమంత్రి డీజీపీలను కలిసి విన్నవించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు తనకు న్యాయం జరగలేదని, విజయసాయిరెడ్డికి డిఎన్ఎ పరీక్షలు నిర్వహించి శాంతికి కలిగిన బిడ్డకు తండ్రి ఎవరో తేల్చాలన్నారు. గత ప్రభుత్వ హయాంలో శాంతి అసిస్టెంట్ కమిషనర్ గా పనిచేసిన కాలంలో రూ.20కోట్లకు పైగా అక్రమాస్తులు సంపాదించిందని,. కుంచనపల్లిలో రూ.4కోట్ల విలువైన విల్లా, జగన్ ఇంటి సమీపంలో రూ.3కోట్ల విలువైన ఇల్లు, విశాఖ సాగర్ నగర్లో ట్రిపుల్ బెడ్ రూమ్ ఫ్లాట్ తోపాటు ఆమెకు విలాసవంతమైన కార్లు ఉన్నాయని మదన్ ఆరోపించారు. విశాఖలో విజయసాయి, సుభాష్, తన భార్య శాంతి కలిసి కొట్టేసిన రూ.1500 కోట్ల భూములపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు, విజయసాయి కుట్రతో కోల్ కతా బదిలీ అయిన తనను తిరిగి హైదరాబాద్ కు ట్రాన్స్ ఫర్ చేయించాలని మదన్ మోహన్ కోరారు. ఉన్నతాధికారులతో మాట్లాడి న్యాయం చేస్తామని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

## జమిలికి వైసీపీ, బీఆర్ఎస్ సై ?

బిల్లుని కాంగ్రెస్ తీవ్రంగా వ్యతిరేకించింది. అలాగే ఎస్పీ తృణమూల్ కాంగ్రెస్ డీఎంకే, శరద్ పవార్ కి చెందిన ఎన్సీపీ కూడా జమిలి వద్దు అని స్పష్టం చేసింది. మొత్తం మీద ఈ బిల్లు సభలో ప్రవేశపెట్టి జాయింట్ పార్లమెంటరీ కమిటీకి పంపాలని ఎన్డీయే ప్రభుత్వం భావిస్తోంది. అయితే బిల్లుని సభలో ప్రవేశపెట్టి జేపీసీకి పంపించందుకు డివిజన్ కు లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా అనుమతి ఇచ్చారు.ఈ బిల్లుకు అనుకూలంగా 269 మంది సభ్యులు ఓటు వేశారు. వ్యతిరేకంగా 198 ఓట్లు వచ్చాయి. దీంతో ఈ బిల్లు సభలో ప్రవేశపెట్టడంతో పాటు జేపీసీకి కూడా చర్చకు వెళ్తుంది అన్న మాట. ఇదిలా ఉంటే పార్లమెంట్ లో తటస్థ పార్టీలు ఉన్నాయి. లోక్ సభలో వాటికి 11 ఎంపీలు ఉన్నారు. లోక్ సభలో వైసీపీకి ఆ విధంగా నలుగురు ఎంపీలు ఉన్నారు. వైసీపీ అయితే జమిలి ఎన్నికలకు మద్దతుగానే ఉంది అని అంటున్నారు. ఎందుకంటే ఆ పార్టీ కీలక నాయకుడు రాజ్యసభ ఎంపీ విజయసాయిరెడ్డి 2027లోనే జమిలి ఎన్నికలు వస్తాయని తరచూ చెబుతున్నారు. తొందరగా ఎన్నికలు వస్తే తమ పార్టీకి మరో చాన్స్ దక్కుతుందన్న ఆశ వైసీపీలో ఉంది. పైగా ఏపీలో కూటమి ప్రభుత్వం హామీలను అమలు చేయలేదని అందువల్ల తమకు కలసి వస్తుందని కూడా భావిస్తోంది. అందుకే జమిలిని వైసీపీ గట్టిగా కోరుకుంటోంది. మరో వైపు చూస్తే బీఆర్ఎస్ కి లోక్ సభలో ఒక్క ఎంపీ కూడా లేరు. కానీ రాజ్యసభలో ఉన్నారు. ఆ పార్టీ సైతం జమిలికి మద్దతుగానే ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఎందుకంటే జమిలి వస్తే తెలంగాణాలో మరోసారి గులాబీ జెండా పాతవచ్చు అన్నది ఆ పార్టీ ఆలోచన అంటున్నారు. మొత్తానికి ఈ రెండు ప్రాంతీయ పార్టీలు అయితే తన సొంత రాజకీయం కోసం జమిలి ఎన్నికలను కోరుకుంటున్నాయని అంటున్నారు. అయితే ఏపీలో టీడీపీ జనసేన జమిలికి మద్దతు ఇస్తున్న వేళ వైసీపీ కూడా జై కొట్టడం అంటే ఎన్డీయే విధానాలకు మద్దతు ఇస్తున్నట్లే అని అంటున్నారు. ఇండియా కూటమిలో చేరడానికి వైసీపీ ప్రయత్నాలు చేస్తుంది అన్న ప్రచారం ఒక వైపు ఉంది. అలాగే మమతా బెనర్జీ కొత్త కూటమికి ఏర్పాటు చేస్తే అందులో చేరడానికి కూడా వైసీపీ చూస్తోంది అని అంటున్నారు. కానీ వైసీపీ జమిలి వైపు చూస్తోంది. తృణమూల్ కాంగ్రెస్ అయితే జమిలి ఎన్నికల బిల్లునే లోక్ సభలో ప్రవేశ పెట్టవద్దు అంటోంది. మొత్తానికి చూస్తే బీఆర్ఎస్ వైసీపీ జాతీయ స్థాయిలో ఏ కూటమి వైపు లేకుండా తన తటస్థ విధానాలను కొనసాగిస్తూ జమిలికి జై కొడుతున్నారు ఇది అంతిమంగా ఎన్డీయేకు లాభం అని అంటున్నారు. మరి నిజంగా ముందస్తుగా అంటే 2027లో జమిలి ఎన్నికలు జరగకపోతే వ్రతం చెడి ఫలం దక్కని తీరున అటు ఎన్డీయేకి ఇటు ఇండియా కూటమికి కాకుండా పోయే ప్రమాదం ఉందని కూడా విశ్లేషణలు ఉన్నాయి. చూడాలి మరి ఏమి జరుగుతుందో.

## బియ్యం లెక్క తేలింది

కాదా అన్న అంశాల్ని తేల్చేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలు ఫలించాయి. కాకినాడ పోర్టులో గత నెలలో సీజ్ చేసిన స్టెల్లా ఎల్ 1 నౌకలో మొత్తం 4 వేల టన్నుల బియ్యం ఉన్నట్లు గుర్తించామని కలెక్టర్ షన్మోహన్ ప్రకటించారు. అయితే ఇందులో 1320 టన్నులు మాత్రం రేషన్ బియ్యం ఉన్నాయన్నారు. నవంబర్ 29న తమకు దొరికిన ఈ బియ్యాన్ని అధికారులు ల్యాబ్ కు పంపి పరిశీలన చేశారని ఆయన తెలిపారు. దీంతో రేషన్ బియ్యం అక్రమ రవాణా అవుతున్నట్లు గుర్తించామన్నారు. దీన్ని స్థానిక సత్యం బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ ఎగుమతి చేస్తున్నట్లు గుర్తించారు.

అయితే ఇప్పటికే ఓడను సీజ్ చేసిన అధికారులు.. ఇందులో ఉన్న 1320 టన్నుల రేషన్ బియ్యాన్ని బయటికి తెచ్చి సీజ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. అలాగే ఈ బియ్యాన్ని సత్యం బాలాజీ రైస్ ఇండస్ట్రీస్ ఎక్కడి నుంచి తెచ్చి విదేశాలకు ఎగుమతి చేస్తోందో తెలుసుకునే పనిలో అధికారులు ఉన్నారు. మరోవైపు ప్రస్తుతం కాకినాడ పోర్టులో ఎగుమతి కోసం 12 వేల టన్నుల బియ్యం ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. వీటిలో రేషన్ బియ్యం ఉంటే సీజ్ చేస్తామని వెల్లడించారు. కొత్తగా మరిన్ని చెక్ పోస్టులు పెట్టి దేశం నుంచి ఒక్క గ్రాము రేషన్ బియ్యం కూడా ఎగుమతి కాకుండా చూస్తామన్నారు.

జనసేనకు లైఫ్–పవన్ కు ఎలివేషన్ ఇచ్చిన ఏడాది..! : ఈ ఏడాది ఏపీ రాజకీయాల్లో అత్యంత ఎక్కువగా లబ్ధి పొందిన రాజకీయ నేత, పార్టీ ఎవరైనా ఉన్నారంటే అది పవన్ కళ్యాణ్, జనసేన పార్టీ మాత్రమే. ఎందుకంటే 2019 ఎన్నికల్లో పోటీ చేసిన రెండు సీట్లలో ఓడిపోయి, తన పార్టీని సైతం కేవలం ఒక్క సీటుకే పరిమితం చేసుకున్న పవన్ కళ్యాణ్.. గత కొన్నేళ్లుగా వ్యూహాత్మకంగా వేసిన అడుగులు ఫలించాయి. ముఖ్యంగా చంద్రబాబు అరెస్టు ఎపిసోడ్ తో ఆయన లబ్ధి పొందగా.. ఆయన కంటే ఎక్కువగా పవన్ , జనసేన లబ్ధి పొందాయి. దీంతో ఈ ఏడాది జనసేనకు, పవన్ కు రాజకీయంగా ప్రాణం పోసినట్లయింది. గతేడాది చంద్రబాబు అరెస్టు ముందు వరకూ ఓ లెక్క, ఆ తర్వాత మరో లెక్క అన్నట్లుగా పవన్ కళ్యాణ్, జనసేన పరిస్థితి మారిపోయింది. నంద్యాలలో చంద్రబాబు అరెస్టు కు ముందు వరకూ ఆయనతో కానీ, టీడీపీతో కానీ అంతగా టచ్ లో లేని పవన్ కళ్యాణ్.. ఆ ఒక్క ఘటనతో దూకుడుగా వ్యవహరించి వార్తల్లో నిలిచారు. ముఖ్యంగా చంద్రబాబును కలిసేందుకు హైదరాబాద్ నుంచి బయలుదేరుతున్న పవన్ విమానాన్ని అడ్డుకున్న జగన్.. ఆ తర్వాత జనసేనానికి రోడ్డు మార్గాన కూడా ఎంటర్ కాకుండా అడ్డుకున్నారు. దీంతో మరింత పంతంగా ఏపీకి చేరుకుని చంద్రబాబును రాజమండ్రి జైలుకు వెళ్లి కలిశారు. అక్కడే టీడీపీతో పొత్తు కూడా ప్రకటించారు. గతేడాది చోటు చేసుకున్న ఈ పరిణామాలన్నీ జనసేనకూ, పవన్ కు ఈ ఏడాది బాగా కలిసొచ్చాయి. ఈ ఏడాది సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీతో పాటు బీజేపీని కూడా దగ్గరకు తెచ్చి ఎన్డీయే కూటమిగా పోటీ చేయించిన పవన్ కళ్యాణ్ అనుకున్న ఫలితం సాధించారు. రాష్ట్రంలో తన బలాన్ని మించి సీట్లు తీసుకున్న పవన్ కళ్యాణ్ దాని ప్రయోజనం సాధించారు. పోటీ చేసిన 21 అసెంబ్లీ సీట్లు, రెండు ఎంపీ సీట్లలోనూ జనసేనను గెలిపించి 100 స్ట్రైక్ రేట్ సాధించారు. దీంతో పవన్ పేరు దేశంలో మార్మోగిపోయింది. అలాగే ఎన్డీయేలోనూ పవన్ పలుకుబడి బాగా పెరిగింది. ఆ తర్వాత మహారాష్ట్రతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ బీజేపీకి ప్రచారం చేయడం ద్వారా పవన్ జాతీయ రాజకీయాల్లో తన సత్తా చాటుకుంటున్నారు. ఇదంతా ఓ ఎత్తయితే ఏపీ రాజకీయాల్లో డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ ప్రభావం చూపుతున్నారు. కూటమిగా పోటీ చేసి గెలిచిన తర్వాత డిప్యూటీ సీఎం పదవి తీసుకున్న పవన్ .. ఇప్పుడు తన అన్న నాగబాబును సైతం మంత్రి పదవి ఇప్పించుకునే స్థితికి చేరారు. సీఎం చంద్రబాబు సైతం ప్రభుత్వ వ్యవహారాలు, రాజకీయ అంశాలతో పాటు ప్రతీ అంశంలోనూ పవన్ కు ఎక్కడా ప్రయార్టీ తగ్గకుండా చూసుకుంటున్నారు. పవన్ సొంతంగా రాజకీయం చేసినా ఈ స్టేజ్ కు రావడం కష్టమేనన్న వాదన వినిపిస్తోంది.

## పొంచి ఉందా ?

మేలు చేసే నిర్ణయాన్ని తీసుకుంటారు అని అంటున్నారు. అదే కనుక జరిగితే ఏడాది కూడా పూర్తి కాకుండానే కొంతమంది మంత్రి పదవులకు ఎసరు రావచ్చు అన్నది కూడా డౌటానుమానంగా ఉంది అని చెబుతున్నారు. ప్రచారంలో ఉన్న వార్తలు లాంటివి చూస్తే కనుక వచ్చే ఏడాది ఉగాది నాటికి మంత్రివర్గంలో మార్పు చేర్పులు ఉంటాయని అంటున్నారు. అంటే కొత్త ఆర్థిక సంవత్సరం కొత్త తెలుగు సంవత్సరంలో కూటమి మంత్రివర్గంలో కీలకమైన మార్పులే జరగవచ్చు అని చెబుతున్నారు. అలా చూస్తే కనుక జనసేన నుంచి నాగబాబుని మంత్రివర్గంలోకి తీసుకోవడంతో పాటు విశాఖ నుంచి పల్లా శ్రీనివాస్ కి చోటు ఇస్తారని అంటున్నారు. ఆయన బలమైన యాదవ సామాజిక వర్గానికి చెందిన యువ నాయకుడు. మరి ఆయనకు చాన్స్ ఇస్తే అదే సామాజిక వర్గానికి చెందిన కొలుసు పార్థసారథి విషయం ఏంటి అన్నది కూడా చర్చకు వస్తోంది. ఆయన అదే సామాజిక వర్గం నుంచి ఉమ్మడి క్రిష్ణా జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఒకవేళ పల్లాకు చాన్స్ ఇస్తే పార్థసారధికి ఇబ్బంది తప్పదన్న వార్తలూ వస్తున్నాయి. అదే ఉమ్మడి క్రిష్ణా జిల్లా నుంచి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి విజయవాడకు చెందిన వంగవీటి రాధాకు మంత్రి పదవి ఇస్తారు అని అంటున్నారు. ఇక మరో మంత్రిగా కొల్లు రవీంద్ర కొనసాగవచ్చు అని అంటున్నారు. అలా చేస్తే రంగా అభిమానులను పూర్తి స్థాయిలో తమ వైపునకు తిప్పుకోవచ్చని బలమైన కాపు సామాజిక వర్గం దన్ను కూడా దక్కుతుందని టీడీపీ ప్లాన్ అని అంటున్నారు. ఇక పల్లా శ్రీనివాస్ కి పదవి ఇవ్వడం ద్వారా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడమే కాకుండా ఆ సామాజిక వర్గం నుంచి కూడా సపోర్టు పూర్తిగా అందుకోవచ్చు అన్న ఆలోచన ఉందని అంటున్నారు. ఇదే విధంగా జూనియర్ మంత్రులు ఒకరిద్దరి మీద కూడా కత్తి వేలాడుతోంది అని అంటున్నారు. వారి ప్లేస్ లో కూడా కొత్త వారికి చాన్స్ ఇవ్వాలని చూస్తున్నారు అని అంటున్నారు. అలాగే మంత్రి వర్గ శాఖలను కూడా మార్చే చాన్స్ ఉందని అంటున్నారు. ఏది ఏమైనా కొత్త తెలుగు సంవత్సరం ఉగాది వేళ చాలా మంది మంత్రుల జాతకాలు మారే అవకాశాలు అయితే ఉన్నాయని పుకార్లు షికారు చేస్తున్నాయి. ఇందులో నిజమెంత ఉంది అన్నది వేచి చూడాల్సి ఉంది.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

బుధవారం/ డిసెంబర్/18/2024

www.viswamvoice.com




పుష్కర డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్ష,ఉపాధ్యక్షులు

## ఎన్నిక ఏకగ్రీవం

**ఆయకట్టులోని ప్రతి ఎకరాకు సాగునీరు... ఎన్డీఏ కూటమి నాయకులకు కృతజ్ఞతలు**



**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:** పుష్కర డిస్ట్రిబ్యూషన్ కమిటీ అధ్యక్షులుగా అడబాల వీరవెంకట సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా అడపా వీరబాబు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారిణి రాధిక తెలిపారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల అధికారిణి రాధిక ఆధ్వర్యంలో పుష్కర డిస్ట్రిబ్యూషన్ కమిటీ సభ్యులు,అధ్యక్షులుగా అడబాల వీరవెంకట సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా అడపా వీరబాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్డీఏ కూటమి నాయకులు అడబాల, అడపాలకు అభినందనలు తెలియజేస్తూ,పూలమాలవేసి సాల్వాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అడబాల,అడపా మాట్లాడుతూ రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, రాజమహేంద్రవరం రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రాజానగరం నియోజకవర్గ భాజపా కన్వీనర్ నీరుకొండ వీరన్న చౌదరిలకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, కమిటీ సభ్యులకు, రైతులకు పుష్కర ఆయకట్టులోని ప్రతి ఎకరాకు రెండు పంటలకు సాగునీరు అందించడానికి కృషి చేస్తామని, పుష్కర ఆయకట్టు కాలువ పూడికతీతలకు, ఆధునికరణకు పూర్తి సహాయ సహకారాలు అందించాలన్నారు. గత వైసిపి ప్రభుత్వం రైతులను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడానికి పంటల బీమా, ధాన్యం విక్రయాల్లో 48 గంటల్లో నగదు జమ, సబ్సిడీపై వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పంపిణీ, రైతు భరోసా ఎన్నో పథకాలను ప్రభుత్వం రైతులకోసం ప్రవేశపెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు తనకాల నాగేశ్వరరావు, గంగిశెట్టి చంటిబాబు, రొంగల శ్రీను,, అడపా సుధీర్, ముంద్రు గాంధీ, పెద్దపాటి భీమరాజు, భీమరాజు మేడిశెట్టి శివరాం, అడ్డాల శ్రీను, బదిరెడ్డి దొర, ఎన్డీఏ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నీటి సంఘాల డిసి ఎన్నికల్లో

## టీడీపీ, జనసేన హవా



**అమలాపురం టౌన్, విశ్వంవాయిస్ న్యూస్ :** అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గం నీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీ, జనసేన హవా సృష్టించాయి. 12 నీటి సంఘాలకుగాను 7 సంఘాలు టీడీపీ, 5 సంఘాలు జనసేన గెలుచుకున్నాయి. డిస్ట్రిబ్యూటరీ కమిటీ (డిసి) ఎన్నికలలో మూడు చైర్మన్ పదవులు టీడీపీ, రెండు వైస్ చైర్మన్ పదవులు జనసేన, ఒక వైస్ చైర్మన్ టీడీపీ దక్కించుకున్నాయి. కూటమి పంపకాలలో టీడీపీ ఎమ్మెల్యేలు ఉన్న చోట 80 శాతం టీడీపీ, 20 శాతం జనసేనకు కేటాయించాల్సి ఉండగా 45 శాతం పదవులు జనసేనకు ఇవ్వడంపై కూటమిలో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

డిసెంబర్ 31కి వెదజల్లు విధానంలో

## వరినాట్లు పూర్తి చేయాలి



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** దాల్వా పంటకు అందరూ కూడా త్వరితగతిన పనులు పూర్తి చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు కే నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలం పసలపూడి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి కే ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సహాయ వ్యవసాయ సంచాలకులు ఆలమూరు కె. నాగేశ్వరరావు పాల్గొని క్షేత్రస్థాయిలో వెదజల్లుతున్న పంట పొలాలను పరిశీలించి, తదుపరి రైతులకు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. రైతులకు ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తూ మంచి దిగుబడులు సాధించే విధంగా సాధించడానికి ఈ పొలం పిలుస్తుంది కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియపరిచారు. అదేవిధంగా దాల్వా పంటకు అందరూ కూడా త్వరితగతిన పనులు పూర్తి చేసుకుని డిసెంబర్ 31 వ తారీకు లోపల వెదజల్లు విధానంలో పూర్తి చేయాలని రైతులను విజ్ఞప్తి చేస్తూ, ఈ విధంగా చేయడం వలన నీటి కొరత రాకుండా ఉండడమే కాకుండా, కోతలు త్వరగా వచ్చి మూడవ పంట వేయడానికి అవకాశం ఉంటుందని తెలియజేశారు. వెదజల్లు విధానం వలన రైతులకు నాట్లకు అయ్యే ఖర్చులో నాలుగు నుంచి ఐదు వేల ఆదా చేయవచ్చని, అంతేకాకుండా నాట్లు వేసిన పొలాలతో పోలిస్తే పది రోజులు ముందుగా వెదజల్లు విధానం సాగుచేసిన పొలాలు కోతకు వస్తాయన్నారు. మండల వ్యవసాయ అధికారి కే.ప్రభాకర్ మాట్లాడుతూ ఈ దాల్వా పంటకు సంబంధించి పంటల బీమా చేయించుకోవడానికి వరి పంటకు ఎకరానికి 630 రూపాయలు పంట రుణం తీసుకోలేని (నాన్ లోని) పక్షంలో మీసేవ కేంద్రాల్లో కానీ లేదా బ్యాంకులో గాని మీ యొక్క ఆధార్ పట్టాదారు పాస్ బుక్ తో పాటు గ్రామ రైతు సేవా కేంద్రంలో గ్రామ వ్యవసాయ సహాయకుల ద్వారా పంట ధ్రువీకరణ పత్రం తీసుకుని ప్రీమియం చెల్లించవచ్చని అన్నారు. దీని కొరకు గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులకు ఏ విధంగా చేయాలో గ్రామస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారన్నారు. దీనికి డిసెంబర్ 31 వ తారీకు చివరి తేదీ అని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు షారోని మరియు రైతులు పాల్గొన్నారు.

నదీ ప్రవాహానికి ఆటంకపరుస్తూ

## ఇసుక ర్యాంపులు

**నిబంధనలకు విరుద్ధంగా డ్రెడ్జింగ్ యంత్రాలతో ఇసుక తవ్వకాలు**

**అధిక రేట్లకు ఇసుక అమ్మకాలు నిర్వహిస్తున్న ఏజెన్సీలు**

**అనుమతి పత్రాలు లేకుండా ప్రతిరోజు వందల లారీలతో ఇసుక తరలింపు**





**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్:** ఇసుక బకాసురులు గోదావరి నదీ ప్రవాహాన్ని సైతం అడ్డుకొని ఇసుక దోపిడీ చేస్తున్నారు. రాజమహేంద్రవరం గోదావరి పరివాహక ప్రాంతంలో కోటిలింగాల ఘాట్ సమీపంలో పదుల కొద్ది ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేసి ఇసుక దోపిడీకి తెర తీశారు. అధికార పార్టీ నాయకుల అండదండతో ఈ ఇసుక దోపిడీ జరుగుతుంది. గత ప్రభుత్వ హయాంలో కోటిలింగాలు ఘాట్ లో కేవలం 3 ఇసుక రాంపులు మాత్రమే ఉండగా ప్రస్తుతం కోటిలింగాల ఘాట్ పరిసర ప్రాంతాల్లో తొమ్మిది రిగ్గులు ఉండగా, గాయత్రి ర్యాంపులో 7 రిగ్గులు, రూరల్ ప్రాంతమైన కాతేరు లో 12, రిగ్గులు నిర్వహిస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా వే బిల్లులు లేకుండా వందల కొద్ది లారీలను హైదరాబాద్, బెంగళూరు, విశాఖపట్నం, తదితర ప్రాంతాలకు ఇసుక లారీలను తరలించి ఇసుక దోపిడీ చేస్తున్నారు. ఇసుక తరలించేందుకు అనుమతి పత్రాలు లేకపోయినప్పటికీ ఇసుకను రవాణా చేస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ ఇరిగేషన్, పోలీస్, రెవెన్యూ, అధికారులు మామూళ్ల మత్తులో తూతూ మంత్రంగానే తనిఖీలు నిర్వహించి కాలం వెళ్ళదీస్తున్నారు.

**బ్రిడ్జిల సమీపంలోనే ఇసుక తవ్వకాలు :**

గోదావరికి నదిపై నిర్మించిన రోడ్ కం రైల్వే బ్రిడ్జ్,ఫోర్త్ బ్రిడ్జి సమీపంలో ఇసుక అక్రమ తవ్వకాలు నిర్వహిస్తున్నారు. మైనింగ్ శాఖ నిబంధనల ప్రకారం నదిపై నిర్మించిన బ్రిడ్జి లకు సుమారు 1500 మీటర్లు దూరం వరకు తవ్వకాలు నిర్వహించకూడదని నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని తుంగలోకి తొక్కి ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నారు. గతంలో 4వ బ్రిడ్జి ఒక పిల్లర్ కృంగిపోయింది. అయినప్పటికీ రాజకీయ నాయకుల అన్నదండతో ఇసుక బకాసురులు రెచ్చిపోయి ఇసుక తవ్వకాలు నిర్వహిస్తున్నారు. బ్రిడ్జిలకు, పర్యావరణానికి ముప్పు పొంచి ఉన్నపటికీ అధికారులు అండదండతోనే ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయి. ఇదే తీరు కొనసాగితే భవిష్యత్తులో గోదావరి నదిపై నిర్మించిన బ్రిడ్జి లకు ముప్పు పొంచి ఉన్నదని పర్యావరణ నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వీడి ఇసుక దోపిడీను అరికట్టి పర్యావరణాన్ని గోదావరిపై నిర్మించిన బ్రిడ్జిలను రక్షించాలని కోరుతున్నారు.





ఒక్క గ్రాము కూడ పిడిఎస్ బియ్యం దేశం దాటి బయటికి

## వెళ్లిపోకుండా నిరోధిస్తాం

**స్టెల్లా ఎల్ నౌకలో 1320 టన్నుల పిడిఎస్ బియ్యం ఉన్నట్లు నిర్ధారించిన డిసిప్లినరీ టీం**

**కాకినాడ కలెక్టరేట్, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ యాంకరేజి పోర్టులోని స్టెల్లా ఎల్ నౌకలో 1320 టన్నుల పిడియస్ బియ్యం ఉన్నట్లుగా మల్టీ డిసిప్లినరీ టీమ్ తనిఖీలో నిర్ధారణ అయిందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి తెలియజేశారు. మంగళవారం మద్యాహ్నం కలెక్టరేట్ వివేకానంద హాలులో జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి... జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనాలతో కలిసి మీడియా ప్రతినిధలతో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించి పిడియస్ బియ్యం అక్రమ ఎగుమతుల నిరోధ చర్యలపై వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ గత నెల 29వ తేదీన యాంకరేజి పోర్టులో ఎగుమతి కొరకు లోడ్ చేసిన స్టెల్లా ఎల్ నౌకలో తాను జరిపిన తనిఖీలో 640 టన్నులు రేషన్ బియ్యం గుర్తించిన నేపద్యంలో, నౌకలోని మొత్తం బియ్యాన్ని తనఖీ చేసేందుకు ఏర్పాటు చేసిన 5 శాఖల అధికారులతో కూడిన మల్టీ డిసిప్లినరీ టీమ్ ఏర్పాటు చేసామన్నారు. ఈ టీమ్ స్టెల్లా ఎల్ నౌకలోని మొత్తం 4 వేల టన్నుల బియ్యాన్ని 12 గంటల పాటు తనిఖీ చేసి నమూనాలు సేకరించిందని, ఈ నమూనాలా లాబ్ పరీక్షలలో నౌకలోని 3వ కంపార్టుమెంట్ లో ముందు గుర్తించిన 640 పిడియస్ బియ్యంతో పాటు మరో 680 టన్నులు పిడియస్ బియ్యం




ఉన్నట్లు నిర్ధారణ అయిందని తెలిపారు. ఈ బియ్యం సత్యం బాలాజీ రైస్ ఎక్స్ పోర్ట్ ఇండస్ట్రీస్ సంస్థకు చెందినదిగా గుర్తించడం జరిగిందని, ఈ బియ్యాన్ని సదరు సంస్థ ఎక్కడ నుండి, ఎవరి నుండి తెచ్చి ఎగుమతి చేస్తున్నారో విచారణ చేస్తున్నామని ఆయన తెలియజేశారు. స్టెల్లా ఎల్ నౌకలో గుర్తించిన 1320 టన్నుల పిడియస్ బియ్యాన్ని నౌక నుండి అన్ లోడ్ చేయించి యాంకరేజి పోర్టు సీజ్ చేస్తుందన్నారు. పిడియస్ బియ్యం అన్ లోడింగ్ కు 24 నుండి 48 గంటలు సమయ పడుతుందని, అన్ లోడింగ్ అనంతరం సక్రమంగా ఎగుమతి చేస్తున్న 12 వేల టన్నుల బియ్యాన్ని నౌకలో లోడింగ్ కు అనుమతిస్తామన్నారు. స్టెల్లా ఎల్ నౌకను రిలీజ్ చేసే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదను, ఎపుడు రిలీచ్ చేసేది మరల తెలియజేస్తామని ఆయన తెలిపారు. పేదల కొరకు నిర్ధేశించిన బియ్యం అక్రమ తరలింపును పూర్తిగా అరికడతామని, జిల్లాలో ఏ గొడౌను, రైసుమిల్లు, ట్రేడర్ వద్దగాని, ఆటో నుండి షిప్పు వరకూ ఏక్కడ ఉన్న సీజ్ చేసి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. కాకినాడ యాంకరేజి పోర్టు నుండి గాని, డీప్ వాటర్ పోర్ట్ నుండి గాని ఒక్క గ్రాము పిడియస్ బియ్యం కూడా దేశం దాటి బయటికి వెళ్లకుండా నిరోధిస్తామని కలెక్టర్ తెలిపారు. అలాగే నిజాయితీగా వ్యాపార కార్యకలాపాలు జరిపే ఎగుమతి దారులకు, బార్జి వర్కర్లకు ఎటువంటి సమస్య లేకుండా చూస్తామన్నారు. స్టెల్లా ఎల్ నౌక ఉదంతం వల్ల యాంకరేజి పోర్టు నుండి ఎగుమతి కార్యకలాపాలకు ఎటువంటి ఆటంకం, నష్టం కలుగలేదని, ప్రస్తుతం 11 నౌకలు ఈ పోర్టులో ఎగుమతులకు సిద్దంగా ఉన్నాయన్నారు. అలాగే యాంకరేజి పోర్టు ఎగుమతి సామర్థ్యం పూర్తిగా వినియోగించుకున్నాకే, బియ్యం ఎగుమతులను డీప్ వాటర్ పోర్టు ద్వారా అనుమతించడం జరుగుతుందన్నారు. జిల్లా ఎస్పి విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ గత జూన్, జూలై నుండి బియ్యం రవాణాకు సంబంధించి 13 కేసులు నమోదు చేయడం జరిగిందిన్నారు. ఇందుకు సంబంధించి మొత్తం 137 రైసు మిల్లుపై కేసులు నమోదు చేయగా, వీటిలో 89 మిల్లులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానివి, మిగిలినవి తెలంగాణా, జార?ండ్, చత్తీస్ ఘడ్ రాష్ట్రాలవని తలిపారు. ఇప్పటి వరకూ 75 మిల్లులను విజిట్ చేసి వాటి రిజిష్టర్లను పరిశీలించడం జరిగిందన్నారు.



## పార్థసారధినగర్, రైతుబజార్,
# మెయిన్ డ్రెయిన్ పూడికతీత పనులు
### పర్యవేక్షించిన కౌన్సిలర్ నీలం దుర్గ

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** మండపేట మున్సిపల్ సంఘం పరిధిలో 27వార్డ్ పార్థసారథి నగర్, రైతు బజార్, కాలవ గట్టు,లొ గల మెయిన్ డ్రైనేజీ పూడికలు తీత పనులు కౌన్సిలర్ నీలం దుర్గ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ చేపట్టింది. మున్సిపల్ సిబ్బంది, హెల్త్ సెక్రటరీ తో కలిసి ఈ పనులు ఆమె పరిశీలించారు. ప్రజలు ఆరోగ్య సంరక్షణ పట్ల అప్రమత్తంగా వుండాలని విజ్ఞప్తి చేశారు. పరిసరాలను పరిశుభ్రత గా వుండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.




## గొల్లపల్లికి మాలల ఆధ్వర్యంలో చిరు సత్కారం

**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** గుంటూరులో జరిగినటువంటి మాలల సింహగర్జన సదస్సుకు తరలి వెళ్లిన మాలల పక్షాన మమ్మల్ని ప్రోత్సహించి సదస్సుకు వెళ్లడానికి సహకరించిన మాజీ మంత్రి గొల్లపల్లి సూర్య రావుకి చిరు సత్కారం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత పెద్దలు యూతులు భూపతి వెంకటపతి, నల్లి శ్రీనివాస్, బొంతు మనిరాజు, కుసుమ శ్రీ హర్ష,మడబాల రాజ్‌కుమార్, మట్ట సత్తిబాబు, ఉండ్రు జాను, కొల్లాబత్తుల సతీష్, తాడి సహదేవ్, కలిగితి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



బుధవారం 18/డిసెంబర్/2024
www.viswamvoice.com
డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్
విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

## ఘనంగా ఆంధ్రా ఇందిరమ్మ వై.యస్.షర్మిల పుట్టినరోజు వేడుకలు



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** 17.12.24. మంగళవారం ఉదయం 10 గంటలకు అమలాపురం వంటెద్దు వారి వీధిలో సర్దార్ భగత్ సింగ్ పురుపాలక సంఘం పాఠశాలలో అమలాపురం పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వంటెద్దు బాబి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంధ్రా ఇందిరమ్మ వైయస్ షర్మిలమ్మ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినవి. ఈ కార్యక్రమానికి అమలాపురం నియోజకవర్గం కన్వీనర్ అయితాబత్తుల సుభాషిణి పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పిల్లలకు బిస్కెట్లు, పళ్ళు, పెన్నులు, స్వీట్లు, నాయకులు పంచి పెట్టినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు పిసిసి అధికార ప్రతినిధి ముషిణి రామకృష్ణ రావు, ఎఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర, జిల్లా బీసీ సెల్ చైర్మన్ కుడుపూడి శ్రీనివాసరావు, జిల్లా సెక్రెటరీ నిమ్మకాయల ప్రసాద్, స్టేట్ ఎస్సీ సెల్ నాయకులు దేవరపల్లి రాజేంద్ర బాబు, అమలాపురం రూరల్ మండలం అధ్యక్షులు రాయుడు వెంకటరమణ, పట్టణ సెక్రటరీ ముల్లేటి వెంకటేశ్వరరావు, ఏలేశ్వరపు రాధాకృష్ణ, అడపా మాచరయ్య, నిమ్మకాయల త్రిమూర్తులు, కుంచే ధర్మ తదితరులు పాల్గొన్నారు. ఇట్లు వంటెద్దు బాబి. పట్టణ అధ్యక్షులు

# డిపార్ట్‌మెంటల్ పరీక్షలు - 2024 కొరకు రెండు పరీక్షా కేంద్రాలు ఏర్పాటు
### ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి కె.మాధవి

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** అమలాపురం డిసెంబర్ 17: నూతనంగా ఏర్పడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు ఆరు నెలలకు ఒకసారి నిర్వహించే డిపార్ట్మెంటల్ పరీక్షలు - 2024 సెషన్ నిర్వహణ కొరకు జిల్లాలో రెండు పరీక్షా కేంద్రాలను ప్రభుత్వం ఏర్పా టు చేసిందని ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి కే మాధవి తెలిపారు. మంగళవారం స్థానిక డిఆర్ఓ ఛాంబర్ నందు ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ డిపార్ట్మెంటల్ పరీక్షల నిర్వహణ సన్నద్ధతపై అధికారులతో సమావేశం నిర్వహించి దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 18, 20వ తేదీలలో స్థానిక బివిసి ఇంజనీరింగ్ కళాశాల మరి యు కాట్రేనికోన మండలం చెయ్యేరు గ్రామంలోని శ్రీనివాస ఇంజనీరింగ్ కళా శాలలను ఎంపిక చేసిందన్నారు.ఆబ్జెక్టివ్ టైప్ సెక్షన్ -1 పరీక్షలు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు నిర్వహిస్తారని, ఆబ్జెక్టివ్ టైప్ సెక్షన్ 2 పరీక్షను మధ్యాహ్నం మూడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహిస్తారని ఆమె తెలిపారు. ఈనెల 18 వ తేదీ బుధవారం బీవీసీ ఇంజనీరింగ్ కళాశాల భట్లపాలెం నందు ఉదయం పూట డిపార్ట్మెంటల్ పరీక్ష సెక్షన్ -1 రాసేందుకు 150 మంది ఉద్యోగులు హాజరుకానున్నారని, మధ్యాహ్నం పూట నిర్వహించే సెక్షన్- 2 పరీక్షకు 129 మంది హాజరుకానున్నారు అదేవిధంగా శ్రీనివాస ఇంజనీరింగ్ కాలేజ్ నందు నిర్వహించే ఉదయం పూట నిర్వహించే డిపార్ట్మెంటల్ పరీక్ష సెక్షన్ -1 రాసేందుకు 133 మంది ఉన్నారని మధ్యాహ్నం పూట సెక్షన్-2 పరీక్ష నిర్వహణ ఉద్యోగ అభ్యర్థులు లేని కారణంగా నిర్వహించడం లేదన్నారు. ఈనెల 20వ తేదీ శుక్రవారం బీవీసీ ఇంజనీరింగ్ కాలేజ్ భట్లపాలెం నందు ఉదయం పూట డిపార్ట్మెంటల్ పరీక్ష సెక్షన్ - 1 రాసేందుకు 175 మంది హాజరుకానున్నారని మధ్యాహ్నం పూట నిర్వ హించే సెక్షన్ 2 పరీక్షకు 175 మంది హాజరు కానున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్షన్ సూపరింటెండెంట్ పి గిరిజారాణి, ఉప తాసిల్దార్లు అశోక్ కుమార్ గోపాలకృష్ణ, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు



# ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేయాలి

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రతి ఇంట్లో ఒక పారిశ్రామికవేత్తను తయారు చేసేలా ఎంటర్ప్రెన్యూవర్షిప్ అభివృద్ధి కార్యక్రమం (ఎంటర్ప్రెన్యూవర్షిప్ డెవలప్మెంట్ ప్రోగ్రాం)ను డిసెంబర్ 22న రామచంద్రాపురంలో నిర్వహించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ తెలిపారు. రామచంద్రపురం మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను స్థానికీకరణ చేయడం అనే అంశంపై మండలంలోని సర్పంచులు,మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి డిసెంబర్ 17 నుంచి 18 వరకు రెండు రోజులపాటు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్ మంగళవారం ముఖ్యఅతిథిగా పాల్గొని శిక్షణా



తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యసాధనలో భాగంగా ప్రతి కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త ను తయారు చేయాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశం అన్నారు. అందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పరిశ్రమల ఆధారిత నైపుణ్య కల్పనకు భరోసానివ్వనుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాల కు అనుగుణంగా డిసెంబర్ 22 న రామచంద్రపురం వివిఎస్ఎన్ కాలేజ్ ప్రాంగణంలో ఉదయం 9 గంటలకు సుమారు 1054 చిన్న పరిశ్రమలకు సంబంధించి రాష్ట్ర, జిల్లాస్థాయి అధికారులు ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించే కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరిశ్రమల స్థాపనకు సంబంధించి అన్ని రకాల అనుమతులు, బ్యాంకు లోన్లు మంజూరు చేయించడానికి ప్రత్యేకంగా అనుభవజ్ఞులైన పది బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వారు ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకోవాలనుకునే వారికి తోడ్పాటు అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఎంపీడీవో రాజు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం,గ్రామ సర్పంచులు, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మా పొలంలో అక్రమంగా వేసిన రోడ్డును తొలగించండి



**బాపట్ల, విశ్వం వాయిస్ న్యూస్ :** మీ భూమి-మీ హక్కు రెవెన్యూ సదస్సులో అర్జీ ఇచ్చిన దళిత రైతు యన్నం సురేష్ భట్టిప్రోలు మండలం పెసర్లంక గ్రామంలో ఈరోజు జరిగినటువంటి మీ భూమి మీ హక్కు రెవెన్యూ సదస్సులో పెసరలంక గ్రామానికి చెందిన యన్నం సురేష్ తన పొలమును అన్యాయంగా అక్రమముగా ఆక్రమించి దేవ భక్తునీ వినోద్ సాయి, మరి కొంతమంది నా పొలములో మధ్యలో గుండా కంకర ఇసుక మట్టిని ఉపయోగించి వాళ్ళ పొలము లోకి వెళ్ళుటకు అక్రమంగా రోడ్డు వేశారు, అక్రమముగా వేసిన రోడ్డును తొలగించి నా భూమిని నాకు అప్పగించండి అని మీ భూమి మీ హక్కు రెవెన్యూ సదస్సులో తహసిల్దార్ కు అర్జీ ఇచ్చినాడు తహసీల్దార్ వెంటనే స్పందించి రెవెన్యూ సదస్సు ముగిసిన తర్వాత యన్నం సురేష్ పొలంలో అక్రమంగా వేసిన రోడ్డును పరిశీలించి బాధితుడైన యన్నం సురేష్ కు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## ఆటో కార్మికులకు ఎన్నికలు ముందు ఇచ్చిన
# హామీలు ఎప్పుడు నెరవేరుస్తారు
### ఆటో యూనియన్ సమావేశం



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** పగలు రాత్రి అని తారతమ్యం లేకుండా కష్టపడి జీవనం సాగించే ఆటో డ్రైవర్ లు తమ హక్కుల సాధనకు ఐక్యంగా ముందుకు సాగాలనీ జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు వాసంశెట్టి సత్తిరాజు పేర్కొన్నారు. రామచంద్రపురం డివిజన్ ఆటో యూనియన్ అధ్యక్షులు పెనుముచ్చి బాబు సుకుమార్ ఆధ్వర్యంలో ఆటో కార్మికుల సమా వేశం మండపేట ఏడిద రోడ్డులోని న్యూ ఆర్టీసీ కాంప్లెక్స్‌లో మంగళవారం జరిగింది.ఈ సమావేశానికి జిల్లా యూనియన్ అధ్యక్షులు వాసంశెట్టి సత్తిరాజు ముఖ్యఅతిథిగా పాల్గొని కార్మికుల సమస్యలపై చర్చించారు. యూనియన్లు అన్ని ఒక తాటిపై ఉండి సమస్యలపై యుద్ధం చేయాలన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఆటో కార్మికులకు వాహన మిత్ర సదుపాయం కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన వెంటనే నేరుగా అకౌంట్లో వేస్తామని మాటిచ్చారన్నారు.ఇప్పటి వరకు బడ్జెట్లో కూడా పెట్టకపోవడం చాలా బాధాకరమని అవేదన వ్యక్తం చేశారు.ఇదే విషయంపై మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు దృష్టికి తీసుకుని వెళ్లి ప్రభుత్వానికి తెలిసే విధంగా పోరాడాలని పేర్కొన్నారు.ఆటో కార్మికులకు మూడు సెట్ల స్థలం కేటాయించలాన్నారు. ఈ సమావేశంలో కామిరెడ్డి చంద్రావు,వాసంశెట్టి శ్రీనివాసరావు, బొమ్మ పనింద్ర, ఆటో యూనియన్ నాయకులు సన్మాల వెంకన్న, మారంపూడి విజయ్,కట్టింగ్ వెంకటరావు,మాండ్రు శీను,సన్మల ధనరాజు, ఎస్ డి సంధాని, ములపర్తి హరి ఆటో కార్మికులు పాల్గొన్నారు.

## వన్ మ్యాన్ కమిషన్ గో బ్యాక్ అని నినదిస్తూ
# వినతిపత్రం ఇవ్వడానికి కదలండి
### - మాలల మహా గర్జన సభను జయప్రదం చేసిన అందరికీ ధన్యవాదాలు
### - కాకినాడ జిల్లా మాల సంఘాల జేఏసీ

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఈ నెల 19వ తేదీన వస్తున్న మిశ్రా వన్ మెన్ కమిషన్ ను వ్యతిరేకించండి. కాకినాడ జిల్లా మాల సంఘాల జేఏసీ ఈరోజు కాకినాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మాలల మహాగర్జన సభను జయప్రదం చేసిన అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ఏ విధంగా ఐక్యతతో బహిరంగ సభను జయప్రదం చేసాము అదే విధంగా ఈ నెల 19వ తారీకు అనగా గురువారం కాకినాడ జిల్లాకు రాబోతున్న మిశ్రా వన్ మాన్ కమిషన్ ను వ్యతిరేకిస్తూ ఆరోజు అందరూ బ్లాక్ కలర్ నల్ల దుస్తులు ధరించి రావాలని ఆరోజు వన్ మాన్ కమిషన్ కి వర్గీకరణకు వ్యతిరేకంగా వినతి పత్రాలు అందించాలని పిలుపునివ్వడం జరిగింది. అదేవిధంగా గో బ్యాక్ మిశ్రా కమిషన్



అనే నినాదాలుతో ముందుకు సాగాలని కాకినాడ జిల్లా మాల సంఘాల జేఏసీ ఐదుగురు అధ్యక్షులు లింగం శివకుమార్,మాల మహానాడు జాతీయ ప్రధాన కార్యదర్శి బుంగ సతీష్ కుమార్, దళిత ప్రజా చైతన్యం రాష్ట్ర అధ్యక్షులు మాత సుబ్రమణ్యం సుబ్బు భాయ్,బహుజన సమాజ్ పార్టీ కాకినాడ జిల్లా కండవల్లి లోవరాజు,మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అడబాల గురునాథ్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు కలిసి పిలుపునివ్వడం జరిగింది.

## ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా దివ్యాంగుల అధ్యక్షుడుకి ఘన సన్మానం

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లాలో ప్రపంచ దివ్యంగుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే బుచ్చియ్య చౌదరి, రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, చేతుల మీదుగా అఖిల భారత దివ్యాంగుల హక్కుల వేదిక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు పలివెల రాజుకి సన్మానం చేయడం జరిగింది.



## ఆటపాటలతో కూడిన
# విద్యకు ప్రాధాన్యమివ్వాలి

**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యార్థి అభ్యసనానికి ప్రాథమిక విద్య పునాది వంటిదని, ఆ దశలో ఆటపాటలతో కూడిన విద్యకు ప్రాధాన్యమివ్వాలని ఎస్‌సీఈఆర్‌టీ సైకాలజిస్ట్ కోఆర్డినేటర్ ఆర్. రంగయ్య పిలుపునిచ్చారు. మండలంలోని కొండ గుంటూరులోని సత్యసాయి



పరిమళ కళాశాలలో జరుగుతున్న ఎఫ్ఎల్ఎన్ ట్రైనింగ్ సెంటర్‌ను ఆయన మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా రంగయ్య మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి విద్యార్థి స్థాయికి వెళ్లి ఉపాధ్యాయుడు బోధన చేయాలని, అప్పుడే విద్యార్థి అభ్యసనా స్థాయిని చేరుకోగలడన్నారు. చిన్నారి పుట్టిన నాటి నుంచి ఓవనిమిది సంవత్సరాల వయస్సును ప్రారంభ సంవత్సరాలుగా పేర్కొంటారన్నారు. ఆ దశలోనే విద్యార్థి మానసిక వికాసం వేగంగా ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు శిక్షణ పొందిన అనంతరం క్షేత్ర స్థాయిలో అమలు చేసినప్పుడే తీసుకున్న శిక్షణకు సార్థకత ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వ ఆశయాన్ని క్షేత్ర స్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ట్రైనింగ్ పొందుతున్న ఉపాధ్యాయులకు అందుతున్న సదుపాయాలపై ఆరా తీశారు. అలాగే ఉపాధ్యాయులు తీసుకుంటున్న శిక్షణ ఎలా ఉంది? సబ్జెక్టు ఎలా అందుతుంది? తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు.

శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులు శిక్షణ ఇస్తున్న తీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. శిక్షణా కేంద్రంలో 278 మంది ఉపాధ్యాయులు శిక్షణ పొందు తున్నట్లు శిక్షణా కేంద్రం కోఆర్డినేటర్ పి.రాంబాబు అబ్జర్వర్ రంగయ్యకు వివరించారు. సమా వేశంలో డైట్ అబ్జర్వర్ దొండపాటి సుధారత్నం, కేఆర్‌పీలు కె.గంగాధరరావు, ఎం.రాంబాబు, వెండర్ పవన్, డీఆర్పీలు పాల్గొన్నారు.

# అంచనాల కమిటీ చైర్మన్ వేగుళ్ళను సత్కరించిన వైసిపి పక్షం

**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అంచనాల కమిటీ చైర్మన్‌గా నియమితులైన తొలిసారి మండపేట కౌన్సిల్‌కు ఎక్స్ అఫిషియో సభ్యునిగా విచ్చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావును మండపేట పురపాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి ఆధ్వర్యంలో వైసిపి పక్ష కౌన్సిలర్ లు ఘనంగా సత్కరించారు. మండపేట కౌన్సిల్ అభ్యర్థన, సాధారణ సమావేశాలు మంగళవారం జరిగాయి.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సమావేశానికి హాజరయ్యారు. దీంతో చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి ఆయనను



శాలువాతో సత్కరించారు. కౌన్సిల్ కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధాకృష్ణ, వైస్ చైర్మన్ వేగుళ్ళ నారాయణరావు, కౌన్సిల్ వైసిపి విప్ పోతంశెట్టి ప్రసాద్,వైసిపి కౌన్సిలర్లు మరిశెట్టి సత్యనారాయణ,జొన్న పల్లి విజయలక్ష్మి, నీలం దుర్గా, యానాన్న ప్రభావతి, ముక్కా లోవారాణి, మోండి భవాని, కోఆప్షన్ సభ్యురాలు శాంత కుమారిలు ఎమ్మెల్యేను సత్కరించి జ్ఞాపిక అందజేశారు.

## దీవెనకరంగా వేలంగి క్రిస్మస్ సెలబ్రేషన్స్




**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కరప మండలం వేళంగి గ్రామంలో కరప మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు పి సత్యప్రసాద్ బాబు, (క్రైస్ట్ చాపల్) ఆధ్వర్యంలో 16.12.24 బ్లెస్ వేళంగి క్రిస్టమస్ సెలబ్రేషన్స్ ఘనముగా జరిగినవి. ఈ కార్యక్రమమును కాకినాడ జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ వైస్ ప్రెసిడెంట్ రెవ ఐ జాన్ సూర్య ప్రకాష్, మరియు కరప మండల పాస్టర్స్ ఫెలోషిప్ ట్రెజరర్ రెవ ఆర్ ప్రతాప్ కుమార్, నడిపించగా క్రిస్టమస్ సందేశమును డా వి జాన్ బెన్నీ, (గుడ్ న్యూస్ మినిస్ట్రీస్) ద్రాక్షారామ బోధించారు మరియు ఈ కార్యక్రమంలో ప్రత్యేకమైన కొరియోగ్రఫీ శాంతాక్లాస్, క్యాండిల్ సర్వీస్ క్రిస్మస్ కేక్స్ పంచి క్రీస్తు నేడు పుట్టెను నినాదములు చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఉన్న దైవజనులు పాల్గొని స్థానిక దైవజనులు రెవ పి సత్య ప్రసాద్ బాబు, రెవ పి స్పర్జన్ రాజు, బ్రదర్ పి రాజ్ కుమార్ బ్రదర్ చార్లెస్ స్పర్జన్, కే సూరిబాబు, సి హెచ్ విద్యాసాగర్, వై కృపావరం, వి మోషే, పి సాయి, ఎస్ స్టీఫెన్ రాజ్, వి శాలెం, యు సతీష్,లు శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామ అభివృద్ధి ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం




**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆర్.జి.ఎస్.ఎ కార్యాచరణ ప్రణాళిక 2025-26-సుస్థిరమైన అభివృద్ధి లక్ష్యాలను సాధించే దిశగా పంచాయతీలు కృషి చేయాలని రాయవరం ఎంపీపీ నౌడు వెంకటరమణ పిలుపునిచ్చారు. రాయవర మండల పరిషత్ కార్యాలయ సమావేశపు హాలులో మంగళవారం ఎంపీడీవో ఎన్ కీర్తిస్పందన ఆధ్వర్యంలో మంగళవారం రెండు రోజుల ట్రైనింగ్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ వెంకటరమణ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని గ్రామంలో చేపట్టవలసిన గ్రామ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. అనంతరం పంచాయతీ విస్తరణాధికారి ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చైతన్యకుమారి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విష్ణుకుమారి, వెలుగు సి సి నాజర్‌లు సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందికి శిక్షణనిచ్చారు.


# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ జిల్లా ఎడిషన్

బుధవారం 18/డిసెంబర్/2024

www.viswamvoice.com






### ఐటిడిఏ ఉపాధ్యాయుల, సీయార్టీల

## అక్రమ డిప్యూటేషన్లను రద్దు చేయాలి

- గురుకుల పాఠశాలల కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ ఉపాధ్యాయుల డిమాండ్లను నెరవేర్చాలి
- ఏటిప ఏ.ఎస్.ఆర్ జిల్లా అధ్యక్షులు సరియం అనిల్‌కుమార్



**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలోని స్థానిక కూనవరం మండల కేంద్రం నందు ఏటిఏ ఉపాధ్యాయుల అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ అల్లూరి సీతారామరాజు జిల్లా అధ్యక్షులు సరియం అనిల్ కుమార్ మాట్లాడుతూ తక్షణమే రంపచోడవరం చింతూరు ఐటిడిఎ ల పరిధిలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను, సీయార్టీల ను అనంతపురం,గుంటూరు మొదలగు సుదూర జిల్లాల కు సాధ్యాసాధ్యాలను పరిశీలించకుండా డిప్యూటేషన్లు వేయడం అన్యాయమని తక్షణమే వారి డిప్యూటేషన్లు రద్దుచేసి వారిని రిలీవ్ చేసి పాత పాఠశాలల్లో కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. గతంలో మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత తీవ్రంగా ఉందని, పాఠశాలలో మూతపడ కుండా తాత్కాలికంగా నడిపించుటకు ఐటీడీఏ ఉపాధ్యాయులను కొంతమందిని రెండు మూడు రోజులు పాటు డిప్యూటేషన్ వేసి పంపమని అధికారులను కోరగా ఆ విధంగా పంపుటకు రూల్స్ ఒప్పుకోవని తెలియజేసి ఉన్నారు. మరి ఏ రూల్ ని పాటించి ఈ ఉపాధ్యాయులకు డిప్యూటేషన్ వేశారో తెలియజేయాలని డిమాండ్ చేశారు.

# ఏఎంసీ చైర్మన్ పీఠంపై ఉత్కంఠ ?

- కరప నాయకులలో చర్చ.. - తీవ్రంగా పోటీ పడుతున్న నాయకులు..
- ఎమ్మెల్యే ఆశీస్సులు ముద్రగడ రమేష్‌కే ఎక్కువ అవకాశాలు.. అంటున్నా మండల విశ్లేషకులు

**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కరప వ్యవసాయమార్కెట్ కమిటి చైర్మన్ పదవి జనసేనకు కేటాయించడంతో పలువురు ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశారు. జనసేన పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న నలుగురు నేతలు చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు శతవిధాల ప్రయత్నాలను ముమ్మరం చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కరప ఏఎంసీ చైర్మన్ పీఠం జనసేనకు కేటాయించడంతో కరప మండలానికి చెందిన పలువురు నాయకులు ఈ పదవిని దక్కించుకునేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తూ, సంబంధిత నాయకులు ఆశీస్సుల కోసం ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నట్లుగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏఎంసీ చైర్మన్ పదవిని దక్కించుకునేందుకు ఎన్నికల సమయం నుంచే పలువురు నాయకులు కాకినాడ రూరల్ జనసేన పార్టీ ఇంచార్జ్, ప్రస్తుత ఎమ్మెల్యే పంతం వెంకటేశ్వరరావు (నానాజీ)నీ అడిగి హామీ పొందినట్లు తెలుస్తుంది. అయితే మండల కేంద్రం కరప గ్రామానికి చెందిన ముద్రగడ రమేష్ పదవిని సాధించే దశకు చేరుకున్నట్లుగా, అతను వ్యవహరిస్తున్న తీరు కనిపిస్తుండగా, పలువురు ఈ నాయకుడిని గురించి చర్చించుకోవడం వినిపిస్తుంది. ఇతను రాజకీయ చరిత్రను అలాగే ఇప్పటి వరకు వ్యవహరించిన విధి విధానాలను ఎక్కువ మంది చర్చించుకుంటున్నారు. రమేష్ కు పదవి వచ్చే పరిస్థితులు ఏ విధంగా ఉన్నాయో దాని గురించి కూడా ఎక్కువమంది రసవత్తరంగా చర్చించుకుంటున్నారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేయడం. సభ్యత్వాలు నమోదు లో తనదైన ప్రతిభను కనబరచడం. నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు చేదోడువాదోడుగా ఉంటూ అందరినీ కలుపుకొని పోయే మనస్తత్వం కలిగిన ముద్రగడ రమేష్ కే కాకినాడ రూరల్ ఎమ్మెల్యే నానాజీ ఏఎంసీ చైర్మన్ పదవి ఇచ్చేందుకు సానుకూలంగా ఉన్నట్లు విశ్వాసనీయ సమాచారం. అలాగే కూటమికి చెందిన టీడీపీ, బీజేపీ నాయకులతో పాటు మండల ప్రజలు రమేష్ కు మద్దతు పలకడం గమనార్హం. ఇదిలా ఉంటే పలువురు జనసేన పార్టీ నాయకులు కూడా తమకు ఏఎంసీ చైర్మన్ పదవి కావాలని పట్టు పడుతున్నట్లుగా మరో సమాచారం తెలుస్తుంది. చాప కింద నీరులాగా వీరు గట్టి ప్రయత్నాలు కూడా చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరు సంబంధిత నాయకుల వద్ద వారి వంతుగా అభిప్రాయాలను తెలుపినట్లుగా తెలుస్తుంది. పదవిని సాధించేందుకు అన్ని విధాలుగా ప్రయత్నాలు చేస్తున్నట్లుగా వారు పలువురితో చెప్పుకున్నట్లుగా కూడా వినిపిస్తుంది. ఈనెలలోనే త్వరలో కరపలోనే దాదాపుగా ఎవరికి చైర్మన్ ఎవరికి వైస్ చైర్మన్ అనే విషయం బహిర్గతం అయ్యే అవకాశాలు ఉండవచ్చునని కూడా కొందరు అనుకోవడం వినిపిస్తుంది. కానీ పదవిని ఆశించే వారిలోనూ, అలాగే సమాచారం కోసం ఎదురుచూస్తున్న వారిలో నూ ఉత్కంఠత నెలకొన్నట్లుగా పరిస్థితులు చోటు చేసుకున్నాయి. ఈ ఉత్కంఠతకు తెరపడి అసలు విషయం బహిర్గతమయ్యే రోజు వరకు అందరూ ఎదురు చూడాల్సిందే కదా..! ఏది ఏమైనా త్వరలోనే కరప ఏఎంసి చైర్మన్ నియామకం జరగనుంది. ఎవరిని చైర్మన్ పదవి వివరిస్తుందో ఏమో కదా.. రాజకీయ వేడి ప్రారంభమైంది.



# ఘనంగా పెన్షనర్స్ డే

- కేంద్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘ వార్షిక సమావేశం నిర్వహణ



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా కాకినాడ సిటీ స్థానిక కోకనాడ కాస్మో క్లబ్ హాల్ లో కేంద్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కె.వి.రంగయ్య ఆధ్వర్యంలో ఘనంగా కేంద్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం కాకినాడ వార్షిక సమావేశం నిర్వహించారు. పెన్షనర్ల డే సందర్భంగా పెన్షనర్ల ఆరాధ్య దైవం డి. ఎస్ నకారా కు కేంద్ర ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం కాకినాడ సభ్యులూ అందరూ కలిసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న 11 మంది సభ్యులు అందరిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు కె.వి.రంగయ్య మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు ను ఎన్నోకోవడం జరిగిందని అందరికీ అభినందనలు తెలిపారు.ఎస్.వి. ఎన్. ఎస్. సాయిరాం కార్యదర్శి మాట్లాడుతూ కార్యదర్శి నివేదిక మరియు జమా ఖర్చులు నివేదికలు ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగిందని పేర్కొన్నారు . జి.ఎస్. సర్వేశ్వరరావు కోశాధికారి మాట్లాడుతూ సంఘ సభ్యులైన 11 మంది సభ్యులను ఘనంగా సత్కరించడం జరిగిందని, ఈ సంఘమునకు మళ్లీ నన్ను తిరిగి కోశాధికారిగా ఎన్నుకున్నందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 70 మంది పెన్షనర్లు పాల్గొనడం చాలా ఆనందంగా ఉందనీ. ఒకే కుటుంబ ముగా పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారని. తురగా సూర్యారావు మాట్లాడుతూ తెలిపారు.

### కరప డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా

## (పీజీ) పుణ్యమంతుల గంగా సత్యనారాయణ




**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం కరప నీటి వినియోగదారుల డిస్టిబ్యూటరీ కమిటీ చైర్మన్‌గా కరప మండలం వేములవాడ నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులు పుణ్య మంతుల గంగ సత్యనారాయణ మంగళవారం ఎన్నికయ్యారు. కమిటీ వైస్ చైర్మన్ గా పెదపూడి మండలం సహపురం గ్రామానికి చెందిన మెర్ల వీర వెంకట ప్రభాకర్ చౌదరి ఎన్నికయ్యారు.. ఈ సందర్భంగా మండల ప్రజానీకానికి పీజీ ( పుణ్యమంతుల గంగ సత్యనారాయణ)అంటే తెలియనివారుండరు ఈయన పేదలకు సహాయ సహకారాలు అందించడం కోసంచారిటీ స్థాపించి చారిటీ పరంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేశారు, అందులో మరి ముఖ్యం గా చెప్పుకొనే విజయవాడ వరదల్లో ఆయన చేసిన సహాయ సహకారాలు, కరోనా సమయంలో ఆయన చేసిన సేవ కార్యక్రమాలు. ప్రతి ఒక్కరితోను మర్యాదగా స్నేహపూర్వకంగా కలుపుగోలుగా ఉండే వ్యక్తి పీజీ అని, ఈయనకి ఈ పదవి రావడం పట్ల మండల ప్రజానీకం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీని డిస్ట్రిబ్యూటీ కమిటీ చైర్మన్ పీజీ మరియు ఆయన సహచర బృందంతో కలిసి తన గెలుపుకు సహకరించినా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేసారు. తన గెలుపుకు ఎంతో ముఖ్యం సహకరించిన మండల సీనియర్ నాయకుడు భోగిరెడ్డి కొండబాబు, భోగి రెడ్డి గంగాధర్, పాట్నిడి విష్ణుమూర్తి, గరగ జిమ్మి మరియు కూటమి నాయకులు తదితరులు సత్కరించి తన విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పీజీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క పదవితో మరింత బాధ్యత పెరిగిందని ఆయన అన్నారు.

## రావులపాలెంలో ఫేన్షనర్స్ డే సందర్భంగా పెద్దలకు సన్మానం



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** 17-12-24వ తేదీ మంగళవారం స్థానిక రావులపాలెం మండలం పెన్షనర్స్ అసోసియేషన్ రావులపాలెం వారు పెన్షనర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమంలోపది మంది సీనియర్స్ కు సన్మానం చేసారు.ఫెన్షనర్స్ లోబాగా సీనియర్ అయిన భమిడిపాటి శ్రీరామ్ గారు పది మందికి సన్మానం చేశారు. వేదపండితులు వేదాఘోష లాచే, ఆశీర్వాదం చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు నారాయణ, సెక్రటరీ పి.గోపాల కృష్ణ మూర్తి మరియు సంఘ సభ్యులు తదితరులు అందరు పాల్గొన్నారు. అనంతరం విందు భోజనాలతో కార్యక్రమం పూర్తి చేశారు.

### డిపార్ట్‌మెంటల్ పరీక్షల నిర్వహణకు

## అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

- అధికారులను ఆదేశించిన జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ద్వారా వివిధ ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఈ నెల 18 నుంచి 23 వరకు నిర్వహించే డిపార్ట్మెంటల్ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. ఈ పరీక్షలకు సంబంధించి రెండు పరీక్షా కేంద్రాలు కాకినాడ పట్టణం ఎస్. అచ్చుతాపురం రైల్వే ట్రాక్ దగ్గర ఉన్న ఆయాన్ డిజిటల్, కాకినాడ రూరల్ మండలం రాయుడుపాలెం వద్దనున్న సాఫ్ట్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని జేసీ తెలిపారు. ఉదయం 10:00 గంటల నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 3:00 గంటల నుంచి ఐదు గంటల వరకు రెండు పూటలా డిస్క్రిప్టు, బహుళైచ్ఛిక పద్ధతుల్లో పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 8:30 నిమిషాల నుంచి 9:30 నిమిషాల వరకు పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం 1:30 నుంచి 2:30 వరకు పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారన్నారు. పరీక్ష రాసి అభ్యర్థులు తమ వెంట హాల్ టికెట్ తో పాటు ఏదైనా గుర్తింపు కార్డు తమ వెంట తీసుకురావాలని జేసీ తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు నిర్వహించాలన్నారు. అదేవిధంగా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు, విద్యుత్ అంతరాయం లేకుండా విద్యుత్ సిబ్బంది అప్రమత్త వ్యవహరించాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి పరీక్షలు సజావుగా జరిగేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జేసీ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు.

### బడుల బలోపేతానికి

## అంగన్వాడీలదే ముఖ్యపాత్ర...!

- అంగన్వాడీలకు మరుగుదొడ్లు, ప్రహారీ గోడలు
- రన్నింగ్ వాటర్, ఆర్వో ప్లాంట్ల సౌకర్యం కల్పన
- స్టేట్ స్కూలు ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ కె.నాగేశ్వర్రావు




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర చాలా కీలకమని, అంగన్వాడీ కేంద్రాల నిర్వహణను అత్యంత ప్రాధాన్యతగా ప్రభుత్వం తీసుకున్నదని ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కూలు ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ కె.నాగేశ్వర్రావు పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ప్రాధాన్యతను గుర్తించిన ప్రభుత్వం వాటిని నానాటికీ మరింత బలోపేతం చేస్తున్నదని ఆయన వెల్లడించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రం శంఖవరంలోని ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని గొంధి కొత్తపల్లి, శంఖవరం, మండపం గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాలను రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ గ్రామీణ రక్షిత తాగునీరు సరఫరా విభాగం స్టేట్ కోఆర్డినేటర్ దవళ వెంకటకృష్ణ మూర్తితో కలిసి నాగేశ్వర్రావు సోమవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా శంఖవరం అరుంధతీ కాలనీలోని అంగన్వాడీ కేంద్రం 8 లో ఆయన "విశ్వం వాయిస్" తో మాట్లాడారు. పాఠశాలలను బలోపేతం చేయడంలో అంగన్వాడీలదే ప్రధాన పాత్రని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల్లోని ప్రభుత్వ భవనాలున్న చోట రన్నింగ్ వాటర్ (పంచాయతీ కుళాయిల నుంచి), ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు, ప్రహారీ గోడల నిర్మాణానికి నిధులను కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యతగా మంజూరు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ గ్రామీణ రక్షిత తాగునీరు సరఫరా విభాగం యంత్రాంగం ఆధ్వర్యంలో ఈ ఆర్వో ప్లాంట్ల ఏర్పాటు, మరుగుదొడ్ల నిర్మాణాలు జరుగు తున్నాయని చెప్పారు. తాము పరిశిలించిన ఈ అభివృద్ధి ప్రగతి నివేదికలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు నివేదిస్తామని ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కూలు ఎడ్యుకేషన్ కోఆర్డినేటర్ కె.నాగేశ్వర్రావు వెల్లడించారు. ఈ అధికారుల వెంట సీడీపీఓ తేపర్తి దేవీరత్న పద్మావతి, శంఖవరం సెక్టార్ ఐసీడీఎస్. ఈఓ అరుణశ్రీ, అంగన్వాడీ కార్యకర్త నాగాబత్తుల రత్నకుమారి ఉన్నారు.

## ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా బుర్రకథ నాటక ప్రదర్శన



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రతి సంవత్సరం డిసెంబర్ 14 నుండి 20 వరకు జరిగే జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం సర్కిల్ నందు అమలాపురం డివిజన్ లో 17వ తారీకు స్థానిక అమలాపురం గడియార స్తంభం సెంటర్లో వినియోగదారుల కొరకు బుర్రకథ కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రదర్శింపజేశారు. దీని ఉద్దేశం ప్రజలు అనవసర విద్యుత్ వాడకాన్ని ఆపవలెనని ఇంట్లో ఉన్న పరికరాలను ఫైవ్ స్టార్ రేటెడ్ పరికరాలను కొనుగోలు చేయాలని ఒక యూనిట్ ఆదా చేస్తే ఉత్పత్తి చేసినట్టేనని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సూపరిండెంట్ ఇంజనీర్ ఎస్ రాజబాబు , ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మోకా రవికుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అన్నవరం , అసిస్టెంట్ ఇంజనీర్ ఆనంద రాజు ఎలక్ట్రికల్ సిబ్బంది పాల్గొని ప్రజలను ఉత్తేజపరిచే దిశగా కార్యక్రమం చేపట్టారు.

# వికలాంగురాలిపై అత్యాచార యత్నం నిందితుడికి రిమాండ్

**కరప, విశ్వం వాయిస్ న్యూస్ :** వికలాంగురాలి పై అత్యాచారయత్నం చేసిన వ్యక్తికి రిమాండ్ విధించినట్లు కరప ఎస్సై సునీత తెలిపారు. కరప మండలం, వేములవాడ గ్రామంలో నివాసం ఉంటున్న కూరుపూడి లక్ష్మీ కి ఒక కూతురు, ఒక కొడుకు సంతానం, ఆమె భర్త హైదరాబాద్‌లో పని చేస్తుంటాడు, లక్ష్మీ కేటరింగ్ పని చేస్తుంది. లక్ష్మీ కూతురు వికరాంగురాలు మరియు మానసిక స్థితి సరిగా ఉండదు. 11.12.2024వ తేదీన సాయంత్రం లక్ష్మి కేటరింగ్ పనికి వెళుతూ, కూతురిని చూసుకోమని, లక్ష్మి కొడుకుతో చెప్పి కేటరింగ్ పనికి వెళ్ళిదీ , సుమారు రాత్రి 9.00 గంటల సమయంలో ఫిర్యాది(లక్ష్మి )కొడుకు తన ఇంటి నుండి పిన్ని ఆయిన గౌరి ఇంటికి వెళ్లగా అదే సమయంలో అదే గ్రామంలో నివాసం ఉంటున్న మట్ట పర్తి వీరబాబు మార్గమధ్యలో పిర్యది(లక్ష్మి )కొడుకుతో సినిమాకు వెళదాము అని అడుగగా అందుకు మా అక్క ఒక్కరే ఇంటి లో ఉంది నేను రాను అని వాళ్ళ పిన్ని ఇంటికి వెళ్ళి వాళ్ళ పిన్నినీ తీసుకొని ఇంటికి వచ్చేసరికి తలుపులు వేసి ఫిర్యాది(లక్ష్మి )కూతురిని బలత్కారం చేయడానికి ప్రయత్నిస్తుండగా, అదే సమయానికి అక్కడకి వచ్చిన కొడుకు, పిన్ని తలుపులు గట్టిగా కొట్టడంతో వీరబాబు తలుపులు తీసి అక్కడ నుండి పారిపోయడు. సదరు విషయం తల్లి తెలుసుకుని అదే రోజు సాయంత్రం కరప పోలీస్‌స్టేషన్‌కి వచ్చి రిపోర్ట్ ఇవ్వగా ఈ విషయంపై కరప ఎస్ ఐ టి. సునీత కేసు నమోదు చేసి భాదితురాలని కాకినాడ జిజిహెచ్‌కి పంపించి దర్యాప్తు చేసి ముద్దాయి మట్టపర్తి వీరబాబును అరెస్ట్ చేసి కాకినాడ కోర్టులో హాజరు పరచగా ముద్దాయికి 14 రోజులు రిమాండ్ ఇవ్వగా సబ్ జైల్ కు పంపినట్టు ఎస్సై సునీత తెలిపారు.

### లోకలైజేషన్ సస్టైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ పై

## సర్పంచులకు అవగాహన : ఎంపీటీవో బత్తిన



కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్: మండలంలోని సర్పంచులు, కార్యదర్శులు, అన్నిశాఖల అధికారులకు రెండు రోజులపాటు లోకలైజేషన్ సస్ట్రైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధిఅధికారి బత్తిన అశోక్ కుమార్ తెలిపారు. మంగళవారం, బుధవారం రెండురోజుల పాటు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు లోకలైజేషన్ సస్ట్రైనబుల్ డెవలప్మెంట్ గోల్స్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఈ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు.

సర్పంచులు, కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు తప్పనిసరిగా విచ్చేసి, ఈ కార్యక్రమం పై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ, ఎంపీపీ వుల్లి సూర్య కుమారి బుజ్జిబాబు తదితరులు ముఖ్య అతిథిగా విచ్చేస్తారన్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోలిఎల్ ఎస్ డి జి శిక్షణా తరగతులు



**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎల్ ఎస్ డి జి శిక్షణ తరగతులు నిర్వహించారు. 2025- 26 సం"లో రెండు రోజుల శిక్షణ తరగతులలో భాగంగా గ్రామాలలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మొదటి రోజు సర్పంచ్ లకు, పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్లకు మరియు సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం భారతి, విస్తరణ అధికారి కె.వి. ఎస్.ఎస్ ప్రకాష్, ఆర్ డబ్ల్యు ఎస్.నాగ శేష వేణి, ఏ.పి.ఎం. ఎండి జిలానీ, పీహెచ్సీ డాక్టర్ ఎన్. రాజు పాల్గొన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎం.ఓ.టి లుగా వైఎస్ రాయుడు మెడికల్, పెద్దలక్ష్మి ఐసిడిఎస్ సూపర్వైజర్, కె. స్టీఫెన్ పంచాయితీ కార్యదర్శి ఉన్నారు.



# క్వారీ గోతుల నీటిలోకి దిగి మళ్ళీ దీక్ష చేస్తా

- బర్రే కొండబాబు హెచ్చరిక
- ప్రమాదకర గోతులు పూడ్చాలని కమిషనర్ కు వినతిపత్రం





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మనుషులు ప్రాణాలు తీస్తున్న ప్రమాదకర క్వారీ గోతులను వెంటనే పూడ్చాలని నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు డిమాండ్ చేశారు.ఈ మేరకు సోమవారం నగరపాలక సంస్థలో నిర్వహించిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కమిషనర్ కేతన్ గార్గే కు కొండబాబు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ గోతులు పూడ్చాలని 2011తాను హైకోర్టులో పిల్ వేసి పోరాటం చేస్తున్నట్లు గుర్తు చేశారు.కోర్టు ఆదేశాలను మైన్స్ అధికారులు, క్వారీ యజమానులు బేఖాతరు చేస్తున్నారని మండిపడ్డారు.ఈ సమస్య పరిష్కారానికి త్వరలో తాను మళ్ళీ క్వారీ గోతుల నీటిలోకి దిగి నిరసన దీక్ష చేపడతానని అల్టిమేటం ఇచ్చారు. తన ప్రాణాలకు ఏమైనా అయితే అధికారులదే బాధ్యత అని హెచ్చరించారు. ప్రమాదకరంగా మారిన సున్నంబట్టి లేఅవుట్ రోడ్డులోని క్వారీ గోతుల్లో మనుషులు పడిచనిపోకుండా తక్షణం రక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.రాజమండ్రి క్వారీ ప్రాంతంలో ప్రమాదకరంగా మారిన క్వారీ గోతుల్లో పడి ప్రజల ప్రాణాలు కోల్పోతున్న సంగతి తెలిసిందే.70 అడుగల లోతు ఉన్న ఈ గోతుల్లో 120 అడుగులఎత్తున నీరుచేరింది. ముఖ్యంగా సున్నంబట్టి లేఅవుట్ రోడ్డులోని క్వారీ గోతులు మరింత ప్రమాదకరంగా మారాయి. ఈ రోడ్డు ఇరుకుగా ఉండడంవల్ల రాత్రిపూట వాహనాలపై వెళ్ళేవారు ఈ గోతుల్లో పడి ప్రాణాలు కోల్పోతున్నారు. ఏడాది క్రితం ఒక వ్యక్తి ఇలాగే క్వారీ గోతుల్లో పడితే కొన ఊపిరితో ఉన్న అతడిని స్థానికులు కాపాడి బయటకు తీశారు.గత సోమవారం నేను నగరపాలక సంస్థ లోని ప్రజాసమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందచేశాను.ఆ మరుసటి రోజే (మంగళవారం)ఈ గోతుల్లో పడి చనిపోయిన ఒక వ్యక్తి మృతదేహం నీటిలో తేలి బయటపడింది.ఇంకా ఎంతమంది ప్రాణాలు కోల్పో వాలని ఆయన ప్రశ్నించారు.ఆరోజుల్లో క్వారీ యజమాని ఈరోడ్డును కూడా క్వారీ రాయి కోసం తవ్వేయడం వల్ల ఈరోడ్డు ఇప్పుడు రెండు అడుగులు ఉంది.పక్కన 12 అడుగులు ఉంది.ఈ సున్నంబట్టి లేఅవుట్ రోడ్డు సగం రాజమండ్రి సిటీ నియోజకవర్గం పరిధిలోను, సగం రూరల్ నియోజకవర్గం పరిధిలోను ఉంది.గత ఇప్పుడైనా ఇరువురు ఎమ్మెల్యేలు ఈ సమస్యపై దృష్టి సారించి రక్షణ చర్యలు చేపట్టాలని కొండబాబు కోరారు.అసలు ఈ క్వారీ తవ్విన యజమానులు ఎవరనేది ప్రభుత్వ అధికారులు గుర్తించాలని డిమాండ్ చేశారు. అలాగే క్వారీ గోతుల్లో నీరు తోడేందుకు పంపింగ్ స్టేషన్ నిర్మాణానికి రూ.61.5 లక్షలతో అంచనాలు రూపొందించారు.ఈ మొత్తం సరిపోదని అంటున్నారు. దీన్ని రూ.కోటికి పెంచాలని కోరారు.దీనిపై నగరపాలక సంస్థ తక్షణ చర్యలు చేపట్టాలని కొండబాబు విజ్ఞప్తి చేశారు. సామాజిక కార్యకర్త వంగూరి విజయసత్య మాట్లాడుతూ తమ సింహాచలనగర్ నివాస గృహాలకు దగ్గరలో ఈ క్వారీ గోతులు ఉండడంవల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.దోమలు పెరిగి రోగాల బారినపడు తున్నారని తెలిపారు.తల్లి కోప్పడిందని పదేళ్ళ పిల్లవాడు క్వారీ గోతుల్లో పడి చనిపోవడానికి వెళ్ళాడంటే ఇది ఎంత ప్రమాదకరంగా ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు.బర్రే కొండబాబు చేసే పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తామని చెప్పారు.కార్యక్రమంలో ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ అధ్యక్షుడు వంగూరి ప్రేమ్ కుమార్,మారు జగదీష్, పదాల మధు కుమార్,కంభంశెట్టి బబ్లు, పెదపూడి రాజు, పెదపూడి బంగారయ్య,గారా సత్య నారాయణ,గారా రాజబాబు, వల్లూరు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- శ్రామిక భవనం నిర్మాణానికి కార్మిక సంఘాలు సహకరించాలి
- భవన నిర్మాణ కార్మిక సంఘాల సమైక్య అధ్యక్షులు బొజ్జ రామకృష్ణ
- శ్రామిక భవనం నిర్మాణానికి అన్ని అధికార పార్టీ నాయకులు సహకరించాలి
- భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషి చేసిన నాళం వెంకటేశ్వరరావు కు ఘన నివాళి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరంలో నూతనం గా నిర్మిస్తున్న శ్రామిక భవన నిర్మాణానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులు కార్మిక సంఘాల నాయకులు సహకరించాలని భవన నిర్మాణ కార్మిక సంఘాల సమైక్య అధ్యక్షులు బొజ్జ రామకృష్ణ పేర్కొన్నారు. రాజమహేంద్రవరం సుబ్రహ్మణ్యం మైదానంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘాల సమైక్య సమావేశంలో ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఒక నీడనిచ్చే నూతనంగా నిర్మిస్తున్న శ్రామిక భవన నిర్మాణానికి అన్ని రాజకీయ పార్టీ నాయకులు, కార్మిక సంఘాల నాయకులు సహకరించాలని పిలుపు నిచ్చారు. ప్రస్తుతం భవన నిర్మాణం పనులు చురుగ్గా సాగు తున్నా యని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్మిక పోర్ట్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ 36 రోజులుగా నిలిచిపోయిందని దానిని పునరుద్ధరించాలని కోరారు. కూటమి ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో ఎన్నికలలో గెలుపొందిన 100 రోజులలో కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వంలో కార్మికులు తీవ్రంగా నష్టపో యారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల కనీస హక్కులు అయిన యాక్సిడెంట్ లో మరణించిన కార్మికులకు ఆర్థిక సహాయం అందించాలని, కార్మికులకు ఎన్ ఎ సి ట్రైనింగ్ టూల్ కిట్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులు ఒకే నెలలో ముగ్గురు మృతి చెందాలని వారి కుటుంబాలకు సంఘం ఏవిధంగాను ఆదుకోలేక పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వారిని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసం శెట్టి సుభాష్ కార్మిక సమస్యలు తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని కోరారు. లేబర్ డిపార్ట్మెంట్ ఖాతాలో ఉన్న రూ 1200 కోట్లు కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి కృషిచేసిన నాళం వెంకటేశ్వరరావు కు ఈ సందర్భంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పార్టీలకు అతీతంగా రాజకీయ నాయ కులను అందర్నీ కలిసి తమ సమస్యలు విన్నవించాలని సమావేశంలో తీర్మానం చేశారు. ఈ సమావేశంలో రాజా రాజా నరేంద్ర పెయింటర్స్ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాజన్ బాబు, ప్లంబింగ్ సంఘం ప్రెసిడెంట్ నాయకులు కొండపల్లి నాగేశ్వరరావు,గుత్తుల ప్రకాష్, పి. శివరామకృష్ణ విశ్వకర్మ వడ్రంగి పనివాళ్ల సంక్షేమ సంఘం శివగుప్తపు శ్రీనివాస్, పి వీరబాబు ఆర్. వి. వి. ప్రసాద్,ఏ.లోవరాజు, కోసూరు సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో అత్యంత విలువైన సంపద దివ్యాంగులు

- ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనం పొంది ఉన్నత లక్ష్యాలను సాధించాలి
- జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి శ్రీనివాస్





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అర్హులైన దివ్యంగులకి అన్ని విధాలుగా అండగా నిలిచి, ప్రభుత్వ పరంగా చేయూత నివ్వడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. మంగళవారం స్థానిక శ్రీగేదెల నూకరాజు కళ్యాణ మండపంలో జిల్లా స్థాయి అంతర్జాతీయ దివ్యాంగ దినోత్సవ కార్యక్రమం నిర్వహించి, దివ్యాంగుల కోసం ప్రత్యేక దృష్టి పెడుతున్న వివిధ రంగాల ప్రతినిధులను సన్మానించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఎన్నికల కోడ్ నేపథ్యంలో డిసెం బర్ 3 కు బదులు డిసెంబర్ 17 న అంతర్జాతీయ దివ్యం గుల దినోత్సవాన్ని ప్రజా ప్రతినిధులు సమక్షంలో చేపట్టడం జరిగిందనీ తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన దివ్యాం గులకి సామాజిక భద్రత పెన్షన్ కింద ఇంటి వద్దనే రూ.6 వేలు ప్రతినెలా అందిస్తున్నట్లు తెలిపారు. పూర్తిగా మంచ నానికి పరిమితమైన వారికి ప్రభుత్వం నిర్దేశించిన మార్గ దర్శకాలను అనుసరించి అర్హత కలిగిన వారికి రూ.15 వేలు పంపిణి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఇందుకోసం ప్రతి సోమవారం పి జి ఆర్ ఎస్ లో అర్జీలను స్వీకరించడం జరుగుతోందని అన్నారు. మంచానికే పరిమితం అయిన దివ్యంగులే రానవసరం లేదని వారి తరపున కుటుంబ సభ్యులు హాజరై అర్జీ అందచేయ్యాలని తెలియ చేశారు. మెకనైజ్డ్ , బ్యాటరీ ట్రై సైకిల్, ట్రై సైకిల్, దివ్యాంగుల చైర్స్ కోసం ఎక్కువ విజ్ఞప్తి వస్తున్నాయనీ, అదే సమయంలో ఎన్ జీ వో సంస్థలు కూడా ఆయా ఉపకరణాలు సరఫరా చేసేందుకు ముం దుకు వస్తున్నట్లు తెలిపారు. దివ్యాంగుల పట్ల సానుభూతి, దయ చూపాల్సిన అవసరం లేదన్నారు. వారిలోని సృజనాత్మకత వెలికి తీసి ప్రోత్సహం అందిం చడం ముఖ్యం అని కలెక్టరు స్పష్టం చేశారు. జిల్లాలో దివ్యంగుల కోసం పనిచేస్తున్న జియాన్, పలుకు సంకల్పం పట్, కన్నా ఫౌండ ేషన్ వంటి సంస్థలు భాగస్వామ్యం ఎంతో స్ఫూర్తి దాయకంగా నిలుస్తున్నాయనీ అభినందించారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు:**
కన్నా ఫౌండేషన్ విద్యార్థి నృత్య ప్రదర్శన,ధవళేశ్వరం పలుకు సంకల్ప పాఠశాల నృత్య ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది.

ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో, ఇన్చార్జి ఎడి డిసేబులెడ్ ఏవివివి ఎస్ లక్ష్మణరావు, సూపరిం టెం డెంట్ నాగ భూషణం, ఇతర అధికారులు,దివ్యంగుల సంక్షే మం కోసం పనిచేస్తున్న వారిని ఘనంగా సత్కరిం చడం జరిగింది. సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పి కొండల రావు, రాయుడు సతీష్, కే. గోవింద్, ఎమ్. పాపిరెడ్డి, ము త్యాల పోసికుమార్, కిరణ్,.రజనీ కుమార్, వై. వెంకటేశ్వర్లు, వై. ఉమా మహేశ్వరి, కె.భరత్ కుమార్, పి రాజు, జి.కొండలరావు, దుర్గా మహేశ్వరి,పెదకాపు, ఈ.విశ్వనాథ్, ఏ.త్రిమూర్తి తదితరులను సన్మానించడం జరిగింది.

## కోరుకొండలో ఘనంగా పెన్షన్స్ డే

### - నకరాకు ఘనంగా నివాళులు



**కోరుకొండ విశ్వం వాయస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగులసంఘం అధ్యక్షులు గొల్లపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో పెన్షన్స్ డే ఘనంగా నిర్వహించారు. మంగళవారం కోరుకొండ ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల భవనంలో "నకరా" చిత్ర పటానికి సంఘ నాయకులు పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సంఘ అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. నకరా సుప్రీంకోర్టులో కేసువేసి, విశ్రాంతి ఉద్యోగుల పెన్షన్ ప్రభుత్వ దయ,దక్షిణాలపై కాకుండా విశ్రాంతి ఉద్యోగుల హక్కుగా పరిగణిస్తూ ఎంతగానో శ్రమిం చారన్నారు. ఆయన కృషి ఫలితమే నేడు మనకు జీవనాధారం అయిందని కొనియాడారు.75 సంవత్సరాలు నిండిన 9 మంది విశ్రాంతి ఉద్యో గులను ఘనంగా సత్కరిస్తూ, విశ్రాంతి ఉద్యోగి పుల్లె పు నాగేశ్వరరావు సహకారంతో అన్నవితరణ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ప్రభుదాస్, ఎస్ ఎల్ ఎన్ హెూమర్, కే రవికుమార్, వి భూపతి మాస్టర్, జీవీఎస్ రవీంద్ర, ఎస్ వీరభద్రరావు, ప్రకాష్ రావు, కొంచ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పీఎంపీ ల నూతన కమిటీ ఎన్నిక



**అనపర్తి, విశ్వం వాయిస్ న్యూస్:** కమ్యూనిటీ పారామెడిక్స్&ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) అనపర్తి, బిక్కవోలు మండలాల నూతన కార్యవర్గ ఎన్నికలు మంగళవారం జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు అధ్యక్షతన ఎస్ఎన్ఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించారు.నూతన కమిటీ కి అధ్యక్షులుగా వాసంశెట్టి నాగేశ్వ రరావు, కార్యదర్శిగా డి సాయి రామారెడ్డి, కోశాధికారిగా నీలంశెట్టి శ్రీనివాస్, ఉపాధ్యక్షులుగా సీహెచ్వీ రామారావు, సహాయ కార్యదర్శి పీటీఎల్ నారాయణ, గౌరవ అధ్యక్షులు ఎన్ఎస్ చలం లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం జరిగిన వైద్య విజ్ఞాన అవ గాహన సదస్సులో రాజమండ్రి కి చెందిన సత్య కిడ్నీ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యనిపుణులు డాక్టర్ ఎన్ సత్యప్రసాద్ హాజరై మాట్లా డుతూ మూత్రాశయ వ్యాధుల గురించి, కిడ్నీ లో వచ్చే రాళ్లు గురించి పీఎంపీలు చేయు ప్రాథ మిక వైద్యం గురించి తెలిపారు, ప్రోస్టేట్ సమస్యల గురించి వివరిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పి దేవానందం, జిల్లా కోశాధికారి పి చిన్ని, రాయవరం మండల కన్వీనర్ ఎన్వీరమణ, కేఎస్ఎన్ మూర్తి,పీ బాల సుబ్ర హ్మణ్యం, కే వెంకట రావు, బాబ్జీ, డివీవీ రాజు తదితరులు హాజర య్యారు. అనం తరం డాక్టర్ సత్య ప్రసాద్ ను సభ్యులు సత్కరించారు.

## భవితకు భరోసా భగవద్గీత శ్లోకాలు

### - లయన్స్ క్లబ్ 1మెదటి వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.జి.మహేంద్ర కుమార్ రెడ్డి



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** భవితకు భరోసా భగవద్గీత శ్లోకాలని 320ఎ లయన్స్ క్లబ్ 1మొదటి వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా.జి.మహేంద్ర కుమార్ రెడ్డి అన్నారు.డా. కమలాకర్స్ మైండ్ అండ్ పర్సనాలిటీ కేర్, నవభారత్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ముషీరాబాద్ బాలికల ఎస్సీ వసతి గృహంలో భగవద్గీత శ్లోకాలుపై పోటీలు నిర్వహించడం జరిగింది. గెలుపొందిన వారికి బహుమతులు,పుస్తకాలు, బాలికలకు నెల రోజులకు కాస్మెటిక్స్,వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తు లను సుహాసిని స్పాన్సర్ చేయగా డా.మహేంద్ర కుమార్ రెడ్డి,రామచంద్ర, సుహాసిని, జ్యోతి రాజా, జయశ్రీ, డా.హిప్నో పద్మా కమలాకర్ అందజేశారు. ఈ సందర్భంగా డా.మహేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ, భగవద్గీత శ్లోకాలతో విద్యార్థుల్లో ఏకాగ్రత అభివృద్ధి చెందుతుంద న్నారు.అర్జునుడు ఎదుర్కొన్న ఆత్మ సంఘర్షణల నుండి నేటి ఆధునిక ప్రపంచంలో మనం ఎదుర్కొంటున్న సమస్యల వరకు, గీతాలోని శ్లోకాలు మనకు ఆత్మబలాన్ని, ధైర్యా న్ని ప్రసాదిస్తాయి న్నారు.జీవన సందేహాలను తొలగించి, మనసును ప్రశాంతపరిచే మార్గాలను సూచిస్తుంది న్నారు. గీతలోని శ్లోకాలు ధర్మం,కర్మ, ఆత్మజ్ఞానం, జీవన విధానాలను సమగ్రంగా వివరించాయని తెలి పారు."భగవద్గీతలోని శ్లోకాలు నైతిక విలువలు, జీవన పాఠాలు అందించడమే కా కుండా మనసుకు శాంతిని కలిగిస్తాయన్నారు. విద్యార్థులు ఈ శ్లోకాలను పఠించడం ద్వారా మానసిక ఒత్తిడిని తగ్గించుకుని, దృష్టి సామర్థ్యాన్ని పెంపొందించుకోవచ్చుని అన్నారు. భగవద్గీత భారతీ య ఆధ్యాత్మిక సంపదలో ఒక అపార రత్నమన్నారు. దానిలోని తత్వాలను జీవితంలో ఆచరించడం అత్యవసరమని చెప్పారు. మహాభారత కాలంలో కేవలం ఒక యుద్ధమే జరిగిందన్నారు.కానీ నేటి మన జీవితాల్లో ప్రతి రోజు కొత్త యుద్ధమేనని చెప్పారు. ప్రతి సమస్య ఒక కురుక్షేత్రమేనన్నారు. ప్రతి క్షణం మనస్సులో శత్రువులా ఉత్పన్నమవుతున్న సంక్లిష్ట ఆలోచనలే నన్నారు.ఈ యుద్ధాలన్నింటికి సమాధానం కృష్ణుడు భగవద్గీతలో ఇచ్చిన 18 అధ్యాయాల్లో స్పష్టంగా ఉందన్నారు.గీతాసారం ఆధునిక ప్రపంచంలోనూ వ్యక్తిత్వ వికాసానికి, జ్ఞానోదయానికి ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. డా.హిప్నో పద్మా కమలాకర్ మాట్లాడుతూ భగవద్గీత ఒక మహా తత్వశాస్త్ర గ్రంథమన్నారు. మనస్సు మనోభావాల వికాసానికి కీలకమైన మార్గదర్శిగా పనిచేస్తుందన్నారు. మనస్సు అశాంతిగా ఉంటే, ఆత్మజ్ఞానం ద్వారా తనిఖీ చేసుకోవచ్చన్నారు.మనం ఎవరో, మన స్వభావం ఏమిటి అన్నది అర్థం చేసుకోవచ్చునని చెప్పారు. మనం చేస్తున్న కార్యాలు వాటి ఫలితాలను ఆశించకుండా, నిస్వార్థంగా చేయాలన్నారు. కోపం మనసులో కాదు మాటలో ఉండాలని.. ప్రేమ మాటలో కాదు మనసులోనూ ఉండాలని భగవద్గీత చెపుతుందన్నారు. అబద్ధంలో ఉన్న భయం కంటే ధైర్యంలో వున్న నిజం,నిజాయితీ లో వుండే గర్వం గొప్పదని తెలుపుతుందన్నారు. కష్ట సుఖాలను సమానంగా స్వీకరిస్తే మనస్సు వృది ్ధ చెందించి, ఆత్మవిశ్వాసాన్ని పెంచుతుందన్నారు. భగవద్గీత మానసిక వికాసాన్ని పెంచడానికి, మన స్సును శాంతంగా ఉంచడంలో,ఆరోగ్యకరమైన జీవనశైలిని ఏర్పరచడంలో, తాత్విక దృష్టిని సాధిం చడంలో సహాయపడుతుందని తెలిపారు. భగవద్గీత శ్లోకాల ప్రాముఖ్యతను విద్యార్థులకు పరిచయం చేస్తూ, ధ్యాన సామర్థ్యాన్ని పెంచడానికి, "మన పిల్ల లు బాగుంటే ప్రపంచం బాగుంటుంది"అనే ఉద్దే శ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. సుహాసిని పాటలు పాడి బాలికలను ఉత్సాహపరిచారు.

# ఘనంగా షర్మిలారెడ్డి జన్మదిన వేడుకలు

### - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుక సేవలు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజమహేంద్రవరం మునిసిపల్ కాలనీలోని ప్రియదర్శిని చెవిటి మూగ పాఠశాలలో కాంగ్రెస్ పార్టీ తూర్పుగోదావరి జిల్లా హ్యూమన్ రైట్స్ అధ్యక్షులు పట్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పట్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షురాలు షర్మిల రెడ్డి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తొలి మహిళా ముఖ్యమంత్రిగా ఆమె ఎన్నికలలో విజయం సాధించాలని కోరారు. జన్మదిన వేడుకలలో భాగంగా కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు.

చిన్నారులకు స్వీట్లు బిస్కెట్లు చాక్లెట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అబ్దుల్లా షరీఫ్, బెజవాడ రంగారావు, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు బిల్డర్ బాబీ,విశాఖ ఇన్చార్జి వంశీ,టి. సత్యనారాయణ,జాలాది నటరాజ్,కిషోర్ జైన్, ఆలీ మొహిద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



## పోసికుమార్ ను సత్కరించిన జిల్లా కలెక్టర్,ప్రముఖులు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** రాజమహేంద్రవరం ఉదయం స్థానిక ఐ.ఎల్.టి.డి జంక్షన్ వద్ద గల గేదెల నూకరాజు కళ్యాణ మండపంలో రాష్ట్ర దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం జరిగింది.ఈ సందర్భంగా దివ్యాంగుల హక్కులకై పోరాడుతున్న ప్రముఖులు ముత్యాల పోసికుమార్ ను ఈ కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజమండ్రి అర్బన్ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మణరావు,17వ వార్డు మాజీ కార్పొరేటర్ రాయుడు సతీష్, రాజమండ్రి రూరల్ టిడిపి అధ్యక్షులు మచ్చేటి ప్రసాద్ చేతుల మీదగా ఘన సత్కారం జరిగింది.




## షార్లో వందో రాకెట్ ప్రయోగానికి ఏర్పాట్లు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఏపీలో శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ మరో మైలురాయికి సిద్ధమవుతోంది. జనవరిలో 100వ రాకెట్ GSLV-F15 ప్రయోగాన్ని ఇస్రో చేపట్టనుంది. దీన్ని పురస్కరించుకుని ఇస్రో అధిపతి డా.సోమనాథ్ ఇటీవల ప్రధానిని కలిశారు. రాకెట్ ప్రయోగ వీక్షణకు రావాలని ఆయన్ను ఆహ్వా నించారు. రాకెట్ ప్రయోగం దృష్ట్యా క్షేత్రస్థాయిలో వివిధ కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించారు.





## భరత్ కుమార్ ను సన్మానించిన కలెక్టర్, ప్రజాప్రతినిధులు



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మంగళవారం రాజమహేంద్రవరం స్థానిక గేదెల నూకరాజు కళ్యాణ మండపంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు విభిన్న ప్రతి భావంతుల సంక్షేమ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ లక్ష్మణరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయిలో దివ్యాంగులకు అత్యుత్తమ సేవలు అందిస్తున్న అంబేద్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం వెంటూరు గ్రామానికి చెందిన అఖిల భారత వికలాంగుల హక్కుల వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఖండవిల్లి భరత్ కుమార్ ను నగర ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ ప్రశాంతి లు దుస్సాలువా కప్పి ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. సన్మాన గ్రహీతకు టిడిపి రైతు విభాగం రాష్ట్ర నాయకులు రిమ్మలపూడి వేణు గోపాల దొర,గ్రామ సర్పంచ్ వి.వెంకట్రావు, జనసేన పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గొడితి సత్యం , ఉపసర్పంచ్ కృష్ణ ప్రదీప్, ఎంపీటీసీ సభ్యులు వి. విజయ్ కుమార్,జి. సుబ్రహ్మణ్యం పలువురు భరత్ కుమార్ కు అభినందనలు తెలిపారు.

## ఆక్వా రైతులకు విత్యుత్ రాయితీ

**తక్షణమే చేప పిల్లల పంపిణీకి చర్యలు మత్స్యకారుల ఇంధన రాయితీకి నిధుల మంజూరు**

**పశుసంవర్ధక శాఖలో ఖాళీల భర్తీకి చర్యలు**

**పశువుల ఆసుపత్రులకు భవన నిర్మాణాలు, మరమ్మతులకు ప్రతిపాధనలు**

**జనవరిలో మత్స్యకార భరోసా, పశువులు, గోర్రెలకు టీకాలు మత్స్య శాశ, పశు సంవర్ధక శాఖల సమీక్షలో**

**రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక, సహకార, మత్స్య, మార్కెటింగ్**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎన్డీయే ప్రభుత్వం ఆక్వా జోన్లతో సంబంధం లేకుండా ఆక్వా రైతులందరికీ విద్యుత్ రాయితీ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మత్స్య శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. మంగళవారం అమరావతి సచివాలయంలో మత్స్య శాఖ, పశు సంవర్ధక శాఖల ఉన్నతాధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్షా సమావేశం నిర్వహించారు. చేప పిల్లల పంపిణీకి తక్షణమే చర్యలు చేపట్టాలని, జనవరి నెలాఖరు లోపు రాష్ట్ర వ్యాప్తంగా ఆయా జిల్లాల్లోని ప్రజా ప్రతినిధులు చేప పిల్లల పంపిణీ పూర్తి చేసేందుకు చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని జాయింట్ కలెక్టర్ల ఆధ్వర్యంలో ఈ ప్రక్రియ వేగవంతం చేయాలని సూచించారు. మత్స్యకారులకు ఇంధన రాయితీలో ఇబ్బందులు తలెత్తడంతో తక్షణమే రూ.6.67 కోట్ల నిధులు మంజూరు చేశారు. ఇకనుంచి ప్రతి ఏటా మత్స్యకారుల బోట్లకు ఇంధన రాయితీకి అవసరమైన నిధులు ముందుగానే మంజూరు చేసేందుకు చర్యలు తీసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. మత్స్యకారులకు మరింత మేలు చేకూర్చే విధంగా ఇంధనం ధర లీటరుకు సుమారు రూ.10/- ఆదా చేసేందుకు మెరైన్ ఇంధనం అందుబాటులోకి తెస్తున్నామని, ప్రభుత్వ పరిధిలో ఉన్న 54 ఫిష్ సీడ్ పాండ్స్ అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. శ్రీకాకుళం, పశ్చిమ గోదావరి జిల్లాల్లో నిలిచిపోయిన మత్స్య సహకార సంఘాల ఎన్నికలు వెంటనే నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.తీర ప్రాంతాల్లో మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు కేరళా తరహాలో కేరళ ప్రభుత్వ సహకారంతో కృత్రిమ రీఫ్ లను ఏర్పాటు చేసి తీర ప్రాంతాల్లో మత్స్య సంపద వృద్ధి చేసేందుకు కృషి చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తీర ప్రాంతంలో హార్బర్లు, జెట్టిలు, ల్యాండింగ్ సెంటర్ల ఏర్పాటుకు కసరత్తు చేసి ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.



**పశుసంవర్ధక శాఖ సమీక్షా :**

పశు సంవర్ధక శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా పశువుల ఆసుపత్రుల భవన నిర్మాణాలు, మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో ఎంబ్రియో ట్రాన్స్ఫర్ టెక్నాలజీ అభివృద్ధి చేసి మేలైన జాతులు, వ్యాధి నిరోధక శక్తి కలిగిన జాతులను వృద్ధి చేసే విధంగా చర్యలు చేపట్టాలని మంత్రి అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. జనవరి నెలలో రాష్ట్రంలో ఉన్న పశువులు, గొర్రెలు, మేకలకు అన్నింటికీ టీకాలు, డీ వార్మింగ్ మందులు అందించాలని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఉపాధి హామీ పథకంతో అనుసంధానం అయిన గోకులం పశువుల షెడ్ల నిర్మాణాలు, గడ్డి జాడు పెంపకం మరింత ఎక్కువ మంది లబ్ధిదారులకు అందించేందుకు నివేదిక సిద్ధం చేయాలని, నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ కార్యక్రమంలో బ్యాంకర్లు మరింత సహకారం అందించే విధంగా బ్యాంకర్లతో చర్చిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

**పశు కిసాన్ క్రెడిట్ కార్డులు :**

పశు పోషకులు, కోళ్ల పెంపకం దారులకు రెండు లక్షల వరకు హామీ లేని రుణం అందించి 3% వడ్డీ రాయితీ కల్పిస్తున్నామని పశు పోషకులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి అచ్చెన్నాయుడు సూచించారు. సమీక్షా సమావేశంలో పశు సంవర్ధక, మత్స్య శాఖల ముఖ్య కార్యదర్శి ఎమ్.ఎమ్.నాయక్, పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్ నాయుడు, మత్స్య శాఖ కమీషనర్ డోలా శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఏపీ డిప్యూటీ సీఎంకు షాక్

### షిప్ సీజ్ చేయడం సాధ్యం కాదన్న కలెక్టర్




**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ పోర్టులో స్టెల్లా నౌక వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. స్టెల్లా షిప్‌ను సీజ్ చేయాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే షిప్ సీజ్ చేయడం కుదరదని కాకినాడ కలెక్టర్ షాన్ మోహన్ పరోక్షంగా తేల్చేశారు. అసలు రేషన్ బియ్యం ఎక్కడి నుంచి తీసుకొచ్చారు..? ఎక్కడ నిల్వ చేశారనే దానిపై దర్యాప్తు జరుగుతోందని అది తేలే వరకు సీజ్ చేయడం కుదరదని కలెక్టర్ వెల్లడించారు.

## లక్ష్మీపురం గ్రామానికి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టండి

- వెలగపల్లి వద్ద సీతపల్లి వాగుపై బ్రిడ్జి నిర్మించాలి
- అధికారులను అనుమతులు ఇవ్వాలి
- ఆదివాసి జేఏసీ,పారా లీగల్ వాలంటీర్స్ డిమాండ్.






**దేవీపట్నం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ సందర్భంగా ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీరు తెల్లం శేఖర్ మాట్లాడుతూ అల్లూరి సీతా రామరాజు జిల్లా, రంపచోడవరం నియోజకవర్గం, దేవీపట్నం మండలం,వి.రామన్న పాలెం గ్రామ పంచాయతీ పరిధిలోని లక్ష్మీపురం గ్రామంలో సుమారు 85 ఆదివాసీ గిరిజన కుటుంబాలు నివాసం ఉంటున్నారన్నారు. భారతదేశానికి స్వతంత్రం వచ్చి 85 సంవత్సరాలు పూర్తికావస్తున్న ఈ గ్రామానికి నేటికీ రోడ్డు మార్గం లేదన్నారు. ఒకవైపు సీతపల్లి వాగు పై బ్రిడ్జి నిర్మించలేదు. మరోవైపు ఫారెస్ట్ అధికారులు రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇవ్వలేదన్నారు. ఈ లక్ష్మీపురం గ్రామంలో చిన్నపిల్లలు,వృద్దులు అనా రోగ్యానికి గురైన గర్భిణీ స్త్రీలు దేవీపట్నం మండలంలోని ఇందుకూరుపేట ప్రభుత్వ హాస్పిటల్ కు గానీ రంపచోడవరం లోని ప్రభుత్వ హాస్పిటల్కు వెళ్లాలంటే వర్షాకాలంలో డోలి మోతలు తప్పడం లేదన్నారు. వర్షాకాలంలో సకాలంలో వైద్యం అందక చనిపోయిన సంఘటన కూడా ఉన్నాయన్నారు. వెలగపల్లి గుంపెన్న పల్లి గ్రామాల మధ్యలో ఉన్న సీతపల్లి వాగుపై బ్రిడ్జి నిర్మించి,లక్ష్మీ పురం కన్నారం గ్రామాల మధ్య ఉన్న అడవి ప్రాంతంలో బీటీ రోడ్డు వేయ్యటానికి ఫారెస్ట్ అధికారులు క్లియరెన్స్ ఇచ్చినట్లయితే అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందన్నారు. కావున సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి తక్షణమే లక్ష్మం పురం గ్రామానికి వెళ్లేందుకు సేతుపల్లి వాకిపై నిర్మించాలని మరియు అటవీ మార్గంలో రోడ్డు వేయటానికి ఫారెస్ట్ అధికారులు క్లియరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే దేవీపట్నం మండలంలోని ముసిని కుంట గ్రామం నుండి నరసాపురం గ్రామం వరకు గతంలో మంజూరైన రోడ్ని పూర్తిచేయాలని, కమలం పాలెం జంక్షన్ నుండి పాత నేలకోట గ్రామం వరకు బీటి రోడ్ వేయాలని,పోతవరం గ్రామం నుండి చిన్నారి గండి గ్రామం వరకు బీటీ రోడ్ వేయాలని, ఇందుకూరుపేట గ్రామం నుండి పెద్ద రమణయ్య పేట గ్రామం వరకు బీటి రోడ్డు వేయాలని, ఇందుకూరు గ్రామం నుండి చిన్న భీంపల్లి గ్రామం వరకు బిటి రోడ్డు వేయాలని,కాక వాడ గ్రామం నుండి తున్నూరు గ్రామం వరకు బీటీ రోడ్ వేయాలని రంపచోడవరం మండలంలోని కింటుకూరు గ్రామానికి రోడ్డు మార్గం వేయడానికి ఫారెస్ట్ అధికారులు క్లియరెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ రోడ్ల సమస్యలపై కూడా ప్రజా ప్రతినిధులు దృష్టి పెట్టి బీటీ రోడ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజలే రోడ్డు మీదకు వచ్చి ఉద్యమాలు చేయడానికి సంసిద్ధమవుతున్నారని ఈ సంద ర్భంగా మీడియాకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథార్టీ రాజమహేంద్ర వరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్,ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దేవీపట్నం బిజెపి మండల అధ్యక్షుడు కారం రామన్న దొర,డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ రాజమహేంద్రవరం, మండల న్యాయ సేవాధికార సంస్థ రంపచోడవరం పారా లీగల్ వాలంటీర్, దేవీపట్నం మండల ఆదివాసి జేఏసీ కార్యదర్శి యలగాడ నాగేశ్వర రావు, కోసు వెంకటే శ్వరరావు, ఇర్ప పండు దొర,కోసు మంగాయమ్మ, జారేపల్లి చిన్న, వెంకన్న దొర, కోసు రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి... సంక్షేమం మాకు రెండు కళ్లు

- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్
- 7,8 డివిజన్లలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అభివృద్ధి...సంక్షేమం తమ కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. స్థానిక 7వ డివిజన్‌లో రూ. 35 లక్షలతో నెస్ట్ ఆసుపత్రి వీధి, 8వ డివిజన్‌లో సుమారు కోటి రూపాయలతో హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకు ఎదురు వీధి రోడ్లలో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలకు మంగళవారం ఆయన జనసేన పార్టీ రాజమండ్రి ఇన్‌ఛార్జ్ అత్తి సత్యనారాయణ (అనుశ్రీ) తదితరులతో శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ఏనాడో ప్రారంభం కావాల్సిన అభివృద్ధి పనులు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా వాయిదా పడి ప్రస్తుతం జరుగుతున్నాయన్నారు. నగరంలో గుంతలను వచ్చే పండుగలోపు పూడ్చడం జరుగుతుందన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చాక నగరంలో సుమారు 10 కోట్లు విలువైన పనులు పూర్తి చేసుకోవడం జరిగిం దన్నారు. అలాగే 22 కోట్ల 51 లక్షలు పనులు జరు గుతున్నాయన్నారు. ఇంకా 3 కోట్ల 90 లక్షల పనులు ప్రారంభించాల్సిన అవసరం ఉందన్నారు. ఇంకా 3 కోట్ల 42 లక్షల పనులు టెండర్ స్టేజ్ లో ఉన్నాయన్నారు. 70 కోట్ల పనులు ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు నెలల్లో పనులు ప్రారంభించగలిగామంటే అది ఎన్డీఏ కూటమికి అభివృద్ధి పట్ల ఉన్న బాధ్యత అన్నారు. ప్రజలకు ఏద్కైతే అవసరమో ఆ పనులు మాత్రమే చేస్తాం కానీ గత వైకాపా నేతల్లా పబ్లిసిటీ కోసం మాత్రం ఏ పని చేయమన్నారు. నగరానికి 70 కోట్ల పనులు అవసరం పడతా ఉన్నాయంటే గత ఐదు సంవత్సరాలు వైకాపా పాలకులు ఏం చేయలేదని స్పష్టంగా అర్ధమ వుతోం దన్నారు. సాంస్కృతికి రాజధాని రాజమండ్రి... ప్రజ లకు ఏం అవసరమో ఆ పనులు చేస్తామన్నారు. కల్చరల్, స్పోర్ట్స్ హబ్‌గా నగరాన్ని తీర్చిదిద్దుతామన్నారు. ఆరోగ్య కరమైన రాజమహేంద్రవరం కోసం తాము కృషి చేస్తున్నామన్నారు. ఏది ఏమైనా ఆరోగ్యకర రాజమండ్రి, గుంతలు లేని సుందరమైన నగరాన్ని ప్రజలు త్వరలోనే చూస్తారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్ర మంలో టీడీపీ నాయకులు వర్రే శ్రీనివాసరావు, కోరుమిల్లి విజయశేఖర్, బొర్రా చిన్ని, కోకోనట్ వాసు,దాస్యం ప్రసాద్, వై దేవీ ప్రసాద్, ప్రతాప్ యాదవ్, కుచ్చర్లపాటి విశ్వ నాథ రాజు, మీసాల నాగమణి, కర్ణం లక్ష్మీనాయుడు, వానపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గుంతలు లేని రోడ్లే లక్ష్యం

**మరమ్మతు పనులను ముమ్మరం చేయాలన్న మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశాలు**

**జనవరి మొదటి వారం నాటికే లక్ష్యాన్ని చేరుకునే విధంగా ప్రణాళికలు రచించుకోవాలన్న మంత్రి**



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సంక్రాంతి నాటికి రహదారుల మరమ్మతు పనులను పూర్తి చేసి, గుంతలు లేని రహదారులు పూర్తి చేయాలని ఆర్ & బీ శాఖ అధికారులకు రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.. నేడు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్ & బీ శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం అనుకున్న విధంగా గుంతల రహిత రహదారుల టార్గెట్ ను చేరుకోవడానికి కేవలం నెల రోజుల సమయమే ఉన్న నేపథ్యంలో మరమ్మతుల పనులను మరింత ముమ్మరం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నిర్దిష్ట కాల పరిమితిని పెట్టుకుని, క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకుని, ప్రణాళికబద్ధంగా పనులను పూర్తి చేసే విధంగా ముందుకుసాగాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన రహదారులను అందించాలనే ఆలోచనతో ప్రభుత్వం పనిచేస్తోందని, కాబట్టి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని క్షేత్రస్థాయి అధికారులకు సూచించారు. రోడ్ల మరమ్మతుల పనులకు సంబంధించి డివిజన్ల వారీగా క్షేత్రస్థాయి నుంచి అందుతున్న రోజు వారి ప్రగతి వివరాలపై ఆయా డివిజన్ల అధికారులతో మంత్రి మాట్లాడారు. కొత్త ఏడాదిలో ప్రజలకు మంచి రోడ్లు అందించాలనే ఆలోచనతో జనవరి తొలి వారం నాటికే పనులు పూర్తి చేయాలనే ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. నూతన సంవత్సరంలో ప్రజల నుంచి రోడ్లకు సంబంధించి ఏ విధమైన విమర్శలకు తావులేకుండా పనిచేయాలన్నారు. వివిధ కారణాలతో వెనుకబడ్డ డివిజన్లకు సంబంధించి వ్యక్తిగతంగా మాట్లాడి, ఎప్పటిలోపు పనులు పూర్తి చేస్తారో టార్గెట్ ఫిక్స్ చేయాలని ఉన్నతాధికారులకు మంత్రి సూచించారు. ఇప్పుడు వెనుకబడ్డ డివిజన్ లు వచ్చే సమావేశం నాటికి పనుల్లో వేగం పుంజుకోవాలన్నారు.రాష్ట్రంలోని మొత్తం 45,378 కి.మీ మేర రాష్ట్ర మరియు జిల్లా ప్రధాన రోడ్లు ఉండగా, అందులో 22,299 కి.మీ రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. మొత్తంగా రూ. 861 కోట్లతో చేపట్టిన రోడ్ల మరమ్మతులకు సంబంధించి ఇప్పటి వరకు 4,157 కి.మీ మేర రోడ్లను గుంతల రహిత రహదారులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రితో పాటు తామంతా రోడ్ల ప్రగతిపై ప్రతి వారం సమీక్షా సమావేశాలు నిర్వహిస్తూ, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనుల వివరాలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నమన్నారు.అలాగే ఇప్పటికే పలు జిల్లాల్లో పర్యటించడం ద్వారా రోడ్ల మరమ్మతులను తాను స్వయంగా పర్యవేక్షించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం రోడ్ల మరమ్మతుల పనుల విషయంలో సీరియస్ గా ఉన్న నేపథ్యంలో క్షేత్రస్థాయిలో అధికారులు సైతం మరింత కష్టపడి పనిచేయాలన్నారు. రోడ్ల మరమ్మతుల పనులు ప్రారంభించిన సమయంతో పోలిస్తే, వర్షాలు వంటి కారణాలతో నేడు కొన్ని డివిజన్ లలో పనులు ముందకొడిగా సాగుతున్నాయని, డివిజన్లలో పనులు తిరిగి వేగం పుంజుకోవాలంటే యుద్ధ ప్రాతిపదికన పని చేయాలన్నారు. అదే సమయంలో ఆయా పనులును సకాలంలో పూర్తి చేయడానికి కాంట్రాక్టర్లపై కూడా ఒత్తిడి పెంచాలన్నారు.. సకాలంలో పనులు పూర్తి చేసిన వారికి జాప్యం లేకుండా త్వరితగతిన బిల్లులు అందజేస్తామని మంత్రి తెలిపారు. గుంతలు లేని రోడ్లే లక్ష్యంగా మిషన్ మోడ్ లో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని, అదే సమయంలో రోడ్ల నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎంత మాత్రం రాజీపడవద్దని మంత్రి స్పష్టం చేశారు. రోజు వారీ రోడ్ల పనుల ప్రగతికి ఎక్కడైనా లోపాలుంటే ఆయా అధికారుల దృష్టికి తీసుకొచ్చి సమన్వయం చేసుకోవాలని క్షేత్రస్థాయి అధికారులకు మంత్రి తెలిపారు .




# ఉపేంద్ర యుఐ

## ఆడియన్స్‌ని టెస్ట్ చేస్తున్నారా?

విలక్షణ నటుడిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సొంతం చేసుకున్న నటుడు ఉపేంద్ర. కన్నడ సూపర్ స్టార్‌గా అతనికి ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ కూడా ఉంది. ఉపేంద్ర దర్శకుడిగా కూడా మంచి హిట్స్ అందుకున్నాడు. ఆయన చెప్పే కథలు చాలా విభిన్నంగా ఉంటాయి. వాటిని అర్థం చేసుకుంటే చాలా థ్రిల్లింగ్‌గా అనిపిస్తాయి. లేదంటే బోరింగ్‌గా ఉంటాయి. సినిమాటిక్ రూల్స్ అన్ని బ్రేక్ చేసి ఉపేంద్ర తన కథలని తెరపై ఆవిష్కరిస్తూ ఉంటారు. ఎవ్వరు చేయనటువంటి పాత్రలు చేస్తారు. అందుకే విలక్షణ నటుడిగా ఉపేంద్రకి మంచి గుర్తింపు ఉంది. డబ్బింగ్ సినిమాల ద్వారానే తెలుగు ప్రేక్షకులకి కూడా ఉపేంద్ర చేరువ అయ్యారు. ఆయన నుంచి డిసెంబర్ 20న 'యుఐ' మూవీ థియేటర్స్‌లోకి వస్తోంది. ఉపేంద్ర స్వీయ దర్శకత్వంలోనే ఈ చిత్రం తెరకెక్కింది. అందుకే మూవీపై కొంత ఆసక్తి నెలకొని ఉంది. ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్ కూడా సినిమాపై డిఫరెంట్ ఒపీనియన్ కలిగించింది. ఏదో కొత్తగా చెప్పబోతున్నాడనే అభిప్రాయం పబ్లిక్‌లో ఉంది. ఇదిలా ఉంటే ఉపేంద్ర కూడా ఈ మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్ లో మాట్లాడుతూ సినిమా గురించి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. ప్రభాస్ 'కల్కి' మైథలాజికల్ వెర్షన్ లో ఉంటుంది. మా సినిమా సైకలాజికల్ వెర్షన్ లో కల్కిలా ఉంటుందని కామెంట్స్ చేశారు. ఈ సినిమా స్టార్టింగ్ నుంచి కథ చాలా డిఫరెంట్‌గా సాగుతుందని, దానిని డీకోడ్ చేస్తే కచ్చితంగా మీరు థ్రిల్ ఫీల్ అవుతారని అన్నారు. అలాగే మీరు ఈ సినిమా చూస్తున్నప్పుడు నేను ఎం చెబుతున్నాను అనేది ఈజీగా డీకోడ్ చేస్తారని కూడా అన్నారు. అయితే ప్రేక్షకులు థియేటర్స్‌కి వచ్చిన తర్వాత తెరపై చెప్పే కథని ఆస్వాదిస్తూ ఉంటారు. డీప్ గా ఆలోచిస్తూ సినిమా చూసే పరిస్థితి ఉండదు. చాలా వరకు రిలాక్స్ అవ్వడం కోసం, ఎంజాయ్ చేయడం కోసమే మూవీకి వస్తారు.

# ఇండస్ట్రీ అబ్బాయి అస్సలు వద్దు బాబోయ్!

తమిళ్ సినిమాల్లో క్యారెక్టర్ ఆర్టిస్టుగా నటిస్తూ తెలుగులో '30 రోజుల్లో ప్రేమించడం ఎలా' సినిమాతో హీరోయిన్‌గా మంచి గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ అమృత అయ్యర్. రామ్ సినిమా 'రెడ్'లోనూ కీలక పాత్రలో నటించినా ఆ పాత్ర పెద్దగా గుర్తింపు తెచ్చి పెట్టలేదు. తెలుగులో ఈమె చేసిన సినిమాలు పెద్దగా హిట్ కాకపోవడంతో ఆఫర్లు తక్కువగా వచ్చాయి. తేజ సజ్జా హీరోగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో వచ్చిన హనుమాన్ సినిమాలో ఈ అమ్మడు హీరోయిన్‌గా నటించింది. 2024 సంక్రాంతికి వచ్చిన ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని సొంతం చేసుకున్న విషయం తెల్సిందే. హనుమాన్ సినిమా తర్వాత ఒక్కసారిగా టాలీవుడ్‌లో ఈ అమ్మడు బిజీ అయ్యింది. ఆచితూచి సినిమాలు ఎంపిక చేసుకుంటూ కెరీర్‌లో ముందుకు సాగుతున్న ఈ అమ్మడు త్వరలో అల్లరి నరేష్‌తో కలిసి బచ్చలమల్లి సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఆ సినిమాలో తన పాత్ర తప్పకుండా ప్రేక్షకులను అలరిస్తుందని, సినిమా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది అంటూ ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఆమె పేర్కొంది.

ఆకట్టుకునే అందంతో పాటు నటనలో మంచి ప్రతిభ ఉన్న అమృత తాజాగా ఒక ఇంటర్వ్యూలో పెళ్లి గురించి క్లారిటీ ఇచ్చింది. బచ్చలమల్లి సినిమా ప్రమోషన్‌లో భాగంగా అమృత అయ్యర్ ఒక ఇంటర్వ్యూలో పెళ్లి ఎప్పుడు చేసుకుంటారు అనే ప్రశ్నకు సమాధానంగా... వచ్చే సంవత్సరం ఖచ్చితంగా పెళ్లి చేసుకుంటాను. అయితే ఇండస్ట్రీకి చెందిన అబ్బాయిని పెళ్లి చేసుకునే ఉద్దేశ్యం తనకు లేదు అంది. సినిమా ఇండస్ట్రీకి చెందిన అబ్బాయిని పెళ్లి చేసుకోవడం వల్ల ఇద్దరిదీ ఒకే ఇండస్ట్రీ కావడంతో ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. సినిమా ఇండస్ట్రీకి చెందిన అబ్బాయినే చేసు కుంటే మాట్లాడు కోవడానికి ఏమీ ఉండదు. వేరే ఫీల్డ్ అబ్బాయి అయితే అన్ని విషయాలను గురించి ఒకరితో ఒకరం మాట్లాడుకునే అవకాశం ఉంటుంది. ఇతర విషయాల గురించి తెలుసుకునే అవకాశాలు ఎక్కువ ఉంటాయి.





# అవ్‌నీత్ కౌర్ ఫ్యాషన్ !

అవ్‌నీత్ కౌర్ గ్లామర్ ఇండస్ట్రీలో టాలెంటెడ్ నటి. మోడల్‌గా కెరీర్‌ని ప్రారంభించిన ఆమె తన పేరుకు తగ్గ పనిని సంపాదించుకుంది. నటి మొదట టెలివిజన్ పరిశ్రమలోకి ప్రవేశించింది. అక్కడ ఆమె కొన్ని ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌లు మరియు రియాలిటీ షోలలో పని చేసింది. ఆమె టీవీ షోలు, డాన్స్ ఇండియా డ్యాన్స్ లిల్ మాస్టర్స్, ఝలక్ దిఖ్లా జా 5, మర్దానీ, చంద్ర నందిని, అలాద్దీన్ - నామ్‌తో సునా హెూగా మరియు టికు వెడ్స్ షేరులో పాల్గొని కీర్తిని సంపాదించింది. అవ్‌నీత్ ప్రయాణాన్ని ఇష్టపడుతుంది. ఆమె సోషల్ మీడియాలో చురుకుగా ఉంటుంది మరియు ఎప్పటికప్పుడు తన ప్రొఫైల్‌లో కొత్త చిత్రాలను పంచుకుంటుంది. అవ్‌నీత్ కౌర్ కూడా తన గ్లామ్ గేమ్‌ను మెరుగుపరుచుకునే పనిలో ఉంది. ఆమె విభిన్నమైన దుస్తులను ధరించడానికి మరియు ప్రత్యేకమైన దుస్తులతో ప్రయోగాలు చేయడానికి ప్రయత్నిస్తుంది.

# ఏసుక్రీస్తు చూపిన బాటలో నడవాలి

## - డిప్యూటీ డైరెక్టర్ ఎస్.అబ్రహం




**రాజవోలు, విశ్వం వాయిస్ న్యూస్:** త్యాగం, శాంతి, ప్రేమతో దేన్నైనా సాధించవచ్చునని, ఈ విషయాన్ని ఏసుక్రీస్తు శభూంతి సందేశాన్ని సమాజానికి అందించారని విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టరు ఎస్.అబ్రహాం అన్నారు. రాజమహంద్రవరం రూరల్ మండలం రాజవోలు గ్రామంలోని రమాదేవి గార్డెన్స్‌లో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రాజమహేంద్రవరం డివిజన్ ఎంప్లాయిస్, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ కాన్ఫడరేషన్(న్యూఢిల్లీ) మరియు ఏపీ ప్రేయర్ టీమ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్రహాం మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఏసుక్రీస్తు చూపిన బాటలో నడవడం ద్వారా శాంతి సమాజాన్ని నెలకొల్పాలన్నారు. ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ కాన్ఫడరేషన్(న్యూఢిల్లీ) రాజమహేంద్రవరం శాఖ అధ్యక్షుడు చింతా సురేష్ నేతృత్వంలో గత 13 సంవత్సరాలుగా క్రిస్మస్ వేడుకలను నిర్వహిస్తుండడాన్ని ఆయన అభినందించారు. సురేష్ అంకితభావాన్ని పలువురు ఉద్యోగుల ప్రతినిధులు ప్రశంసించారు. ప్రముఖ పాస్టర్, టీవీ స్పీకర్ ఎం.ఎస్.సునిత్‌వర్ధన్ మాట్లాడుతూ మానవాళిపై దేవునికి ఉన్న ప్రేమ గొప్పదన్నారు. వారి రక్షణకు ఏసుక్రీస్తు ఈ లోకానికి వచ్చారన్నారు. సమావేశానికి రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ ఆర్.నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. సమావేశంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘం అధ్యక్షుడు సానబోయిన రామారావు, ఆల్ ఇండియా ఎస్సీ, ఎస్టీ కాన్ఫడరేషన్(న్యూఢిల్లీ) ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బద్దె జార్జి ఆంథోని, రిటైర్డ్ డైట్ ప్రిన్సిపాల్ అప్పారి జయప్రకాష్, జిల్లా విజిలెన్స్ అండ్ మైనార్టీ సభ్యులు ఎల్‌వీ ప్రసాద్, పోస్టల్ డిపార్ట్‌మెంట్ ఎ.అశోక్‌రాజ్, ఆర్ట్స్ కళాశాల అధ్యాపకుడు జె.జాకబ్, పాస్టర్ టాటా విక్టర్, ఏపీ స్కూల్ ఎడ్యుకేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.శ్రీనివాసరావు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు ఎం.రవికుమార్, సామాజికవేత్త తాళ్లూరి రవిరాయల్, యార్లగడ్డ ప్రసాద్‌చౌదరి, నాగునాయుడు, మత్తేటి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ కౌన్సిల్ సాధారణ, అభ్యర్థన సమావేశాలు

- రెవెన్యూ విభాగంలో తీవ్ర అవకతవకలు...
- లొసుగుల పుట్టా...
- విచారణ చేపట్టాలి....
- మాస్టర్ ప్లాన్ పేరిట దోపిడీ...
- షాదిఖానాకు మహర్దశ...
- క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ త్వరలో ప్రారంభం...



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట పురపాలక సంఘం రెవెన్యూ విభాగంలో తీవ్ర అవకతవకలు వున్నాయని కౌన్సిలర్ చుంద్రు సుబ్బారావు చౌదరి ఆరోపించారు. కౌన్సిల్ అభ్యర్థన, సాధారణ సమావేశాలు చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి అధ్యక్షతన మంగళవారం జరిగాయి. వాణిజ్య షాపులు అద్దెలు బకాయలు రు 52 లక్షలు వున్నాయని చెప్పి ఇప్పుడు రు 4 కోట్లు ఉన్నాయంటూ అసంబద్ధ వివరణ ఇస్తూ తప్పు దోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.దీనిపై తాము కోర్టు ను ఆశ్రయిస్తామని హెచ్చరించారు.గత ఐదేళ్ల వైసిపి పాలన లో మండపేట మాస్టర్ ప్లాన్ ను బూచిగా చూపి దోపిడీ కి పాల్పడ్డారని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సంచలన ఆరోపణలు చేశారు.దీనిపై విచారణ చేపడతామని వెల్లడించారు. బెదిరించి రైతుల విలువైన భూములు,స్థలాలు లక్కొన్నారని మండిపడ్డారు. గాంధీ నగర్ రైతు బజార్ వద్ద అసంపూర్తి నిర్మాణం గా మిగిలిన ముస్లిం ల షాది ఖానా కు అదనం గా రు 1.50 కోట్లు నిధులు మంజూరు చేసి అత్యాధునిక నిర్మాణం చేపడతానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ కు ఈ నెల లోనే ప్రారంభిస్తామని తెలిపారు.

**మాస్టర్ ప్లాన్ పేరిట అవకతవకలు...**

గత వైసిపి ప్రభుత్వ హయంలో వైసిపి నాయకులు మాస్టర్ ప్లాన్ ను ఇష్టమొచ్చినట్లు మార్పు చేసుకుని భ్రష్టు పట్టించారని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు.మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ ఆమోదం అంశం చర్చకు వచ్చినప్పుడు ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ ను అడ్డం పెట్టుకుని గతంలో వైసిపి నాయకులు రైతుల భూములను సగం రేట్లకు దోచుకున్నారని దుయ్యబట్టారు. కావాలనే ఉద్దేశ్య పూర్వకంగా మాస్టర్ ప్లాన్ ఆమోదం పై ఆలస్యం చేశారని ఆరోపించారు. ఇప్పుడు ప్లాన్ ఆమోదం అనంతరం మార్పు లు చేర్పులపై 90 రోజుల గడువువున్న నేపథ్యంలో లైసెన్స్ సర్వేయర్ లను పిలిచి వారి ద్వారా పట్టణ ప్రజలందరికీ ఆమోదయోగ్యంగా మాస్టర్ ప్లాన్ మార్పులపై సమీక్ష చేస్తామన్నారు.

**సత్య శ్రీ రోడ్ ప్రమాద భరితం...**

సత్యశ్రీ సెంటర్ నుండి బైపాస్ రోడ్డు కు వెళ్ళే మార్గం ఇరుకుగా వుండటంతో పాటు అప్రోచ్ దిగిపోవడంతో నిత్యం అక్కడ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని తక్షణం అక్కడ మరమ్మత్తులు చేపట్టాలని 30వ వార్డు కౌన్సిలర్ మారిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. గతంలో ఓ విద్యార్థి సైతం ప్రమాదానికి గురై ప్రాణాలు పోగొట్టుకున్నారని పేర్కొన్నారు. దీనిపై ఎమ్మెల్యే వేగుళ్ళ స్పందిస్తూ తక్షణం అక్కడ పరిస్థితిని సమీక్షించి చర్యలు చేపట్టాలని కమీషనర్ టివి రంగారావు ను ఆదేశించారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత ఎక్కడెక్కడ ఎప్పుడెప్పుడు రోడ్లకు మరమ్మత్తులు చెపట్టారో వచ్చే సమావేశానికి జాబితా ఇవ్వాలని కోరారు.

**షాది ఖానాకు మహర్దశ...**

గతంలో గాంధీనగర్‌లోని షాధీ ఖానా నిర్మాణానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కోటి రూపాయలు మంజూరు చేశారని వేగుళ్ళతెలిపారు. తమ ప్రభుత్వ హయం లో నిర్మాణం చేశామన్నారు. వైసిపి అధికారం చేపట్టిన తర్వాత దాన్ని పట్టించుకోలేదన్నారు. గ్రౌండ్ ఫ్లోర్ ను పార్కింగ్ కు కేటాయించి పై అంతస్తును కోటి యాభై లక్షలతో షాధీఖానా ను నిర్మించే ఆలోచన వుందన్నారు. ఈ నెల 25న క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభిస్తామని చెప్పారు.

**ఏమిటి లొసుగులు...?** కౌన్సిలర్ చుంద్రు చిన సుబ్బారావు చౌదరి మాట్లాడుతూ గత కౌన్సిల్ లో మున్సిపల్ షాపు ల అద్దె బకాయిలు ఎంత వున్నాయని ప్రశ్నిస్తే రు 52 లక్షలు అని చెప్పారన్నారు. కౌన్సిల్ ను తప్పుదోవ పట్టించిన అధికారులపై విచారణ జరిపించే విధంగా కౌన్సిల్ ద్వారా చర్యలు తీసుకోవాలని వైస్ చైర్మన్ నారయ్య బాబు డిమాండ్ చేసారు. దీనిపై కౌన్సిల్ కి ఎలాంటి హక్కు వుందో తెలియజేయాలని కో ఆప్షన్ సభ్యులు రెడ్డి రాధా కృష్ణ కమీషనర్ టివి రంగారావు ను కోరారు. దీనిపై కమీషనర్ స్పందిస్తూ కౌన్సిల్ లో తీర్మానిస్తే విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామన్నారు. ఎమ్మెల్యే వేగుళ్ళ మాట్లాడుతూ గతంలో ఇదే విషయం పై తాను అనేక సార్లు కౌన్సిల్ లో మాట్లాడినట్లు చెప్పారు. విచారణ చేపట్టి సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు పెట్టాలని ఎమ్మెల్యే కమీషనర్‌ను ఆదేశించారు.

**మరుగుదొడ్లు నిర్మించాలి:** ఏడిద రోడ్డులో విద్యార్థుల సౌకర్యార్థం టాయిలెట్‌లు నిర్మించాలని కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్ అధికారులను కోరారు. పట్టణం లో ఖాళీ స్థలాలు అనేకంగా వున్నాయని, ఆయా చోట్ల స్థల యాజమానుల నిర్లక్ష్యం కారణంగా పాములకు ఆవాసంగా మరి ప్రజలు ఇబ్బందులు పడుతున్నాయని ఎమ్మెల్యే వేగుళ్ళ తెలిపారు. దీనిపై సంబంధిత యజమానులకు శుభ్రం చేయించా ల్సిందిగా నోటీసు లు జారీ చేయాలని, వారు స్పందించని పక్షంలో సంబంధిత స్థలాన్ని సైతం జప్తు చేసుకునే అధికారం మున్సిపాలిటీకి వుందని గుర్తు చేస్తూ ఆ ప్రకారం చర్యలు చేపట్టాలని కమీషనర్ కు సూచించారు.

# మా గుడి నిర్మాణంలో అడ్డు పడొద్దు

## అమలాపురంలో అబ్బిరెడ్డి కాలనీ వాసులు ఆందోళన



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** గుడిని తొలగించాలి అంటే మా ఇల్లు కూల్చండి అంటూ మహిళలు పెద్ద ఎత్తున ధర్నా చేపట్టారు అమలాపురం రూరల్ మండలం కామనగరువు అబ్బరెడ్డి కాలనీ విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద గణపతి ఆలయం నిర్మిస్తుంటే అధికారులు అడ్డుకుంటున్నారని స్థానికులు ధర్నా నిర్వహించారు ప్రభుత్వం అధికారులు మా గుడి జోలికి రాకండి అంటూ నినాదాలు చేసారు హిందూ ధర్మాన్ని కాపాడాలి అంటూ మనోవేదనికి గురైతు కాలనీ వాసులు అక్కడే కూర్చుని ఆందోళన చెప్పటారు

# రామచంద్రపురం డిస్ట్రిబ్యూటర్ కమిటీ నీటి సంఘం అభ్యర్థులు ఎంపిక

**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం డిస్టిబుటర్ కమిటీ నీటి సంఘం అభ్యర్థులును ఎన్నుకోనే కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ కేంద్రమైన రామచంద్రపురం తాసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం డిసి ఎన్నిక నిర్వహించారు. ఈ నీటి సంఘం ఎన్నికలులో ఎన్నుకున్న అభ్యర్థులు పసలపూడి నీటి సంఘం అధ్యక్షులుగా నల్లమిల్లి సత్యనారాయణ రెడ్డి డిస్ట్రిబ్యూటర్ కమిటీ అభ్యర్థిగా, రామచంద్రపురం నీటి సంఘం అధ్యక్షులుగా బిక్కిన. జగన్నాధరావు, వైస్ ప్రెసిడెంట్ అభ్యర్థిగా వల్లూరు నీటి సంఘం అధ్యక్షులు కాకర్ల. శ్రీమన్నారాయణ, చెల్లూరు నీటి సంఘం అధ్యక్షులుగా బలుసు వీర వెంకట సత్యనారాయణ మూర్తి, పులగుర్త సంఘం అధ్యక్షులుగా గోడిది.వెంకట కృష్ణారావుని నియమించడం జరిగింది. ఆర్డీఓ అఖిల అభినందనలు తెలియజేసారు. పలువురు శుభాకాంక్షలు తెలిపారు.



VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by **KHANDAVELLI SUNIL KUMAR,** H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: **KHANDAVELLI SUNIL KUMAR.** RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com